జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.

సంపుటి 15 సంచిక 273 విశాఖపట్నం | బుధవారం 31 మే 2023 | 8 పేజీలు | వెల : 5.00

# వైసీపీ గెలుపుపై పీకే మరో సూపర్ ప్లాన్..

## 2024లో బంపర్ మెజారిటీ కోసం ప్రశాంత్ కిషోర్‌తో సీఎం జగన్ కీలక భేటీ..



తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల వేడి మొదలైంది. అధికార వైసీపీ మళ్లీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బృందాన్ని ఉపయోగించుకోవాలని చూస్తుందా..? 2024లో అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే ప్లాన్ రెడీ చేసిందా? అంటే అవుననే అంటున్నాయి తాజా వార్తలు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పొలిటికల్ ప్లానర్ పీకేతో సమావేశం కావడమే ఇందుకు కారణం.. వీరి భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది.. ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఐపాక్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్‌తో కొద్దిసేపు సమావేశమయ్యారు. నీతి ఆయోగ్ జనరల్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి పాల్గొన్న తర్వాత ఈ సమావేశం జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. 2019 ఎన్నికల తర్వాత కూడా ఏపీలో ఐపీఏసీ సీఎం జగన్‌తో కలిసి పనిచేస్తోంది. IPAC నుంచి వైదొలిగినట్లు ప్రశాంత్ చెప్పినప్పటికీ.. అతను తన బృందాలకు మార్గనిర్దేశం చేస్తున్నారని సమాచారం. ఏపీలోని IPAC బృందం మొత్తం 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంది. వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేను తప్పిస్తే ప్రతి ఎమ్మెల్యేపైనా సొంతంగా అంచనా వేసి ప్రత్యామ్నాయ పేర్లను సూచించినట్లుగా సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో క్రమంగా పుంజుకుంటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దానికి సంబంధించిన నివేదికల నేపథ్యంలో పార్టీని పటిష్టం చేసేందుకు ఐ–ప్యాక్‌ని వరుసగా రెండోసారి నియమించుకోవాలని వైసీపీ నిర్ణయించింది. బుధవారం రోజున తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో జరిగే కార్యకర్తల సమావే శంలో ఐ–ప్యాక్ నియామకాన్ని జగన్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. (మిగతా 2లో..)





## నిర్మల్ హృదయ్ భవన్‌లో...

# జగన్ దంపతులు

విజయవాడ : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు మంగళవారం ఉదయం విజయవాడలోని రాఘవయ్య పార్కు సమీపంలో ఉన్న మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నిర్మల్ హృదయ్ భవన్‌ను సందర్శించారు. సిఎం దంపతులకు ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీరావు, తదితరులు స్వాగతం పలికారు. నిర్మల్ హృదయ్ భవన్‌లో ఆశ్రయం పొందుతున్న అనాథ పిల్లలతో సిఎం దంపతులు దాదాపు 30 నిముషాలపాటు ముచ్చటించారు. అక్కడున్న మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ముఖ్యమంత్రి దంపతులు నివాళులర్పించారు. అక్కడే నూతనంగా నిర్మించిన భవనాన్ని పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం తిరిగి తాడేపల్లి నివాసానికి సిఎం జగన్ బయలుదేరారు.

## విధ్వంసంతో ప్రారంభించారు.. దానినే కొనసాగిస్తున్నారు ..

### జగన్ పై చంద్రబాబు ట్వీట్



అమరావతి .. ఎపిలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటితో నాలుగేళ్లు పూర్తయ్యాయి. సరిగ్గా నాలుగేళ్ల క్రితం ఇదే రోజు వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. దీంతో వైసీపీ నాలుగేళ్ల పాలనపై ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. అయితే వైసీపీ నాలుగేళ్ల పాలనపై తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ట్విట్టర్ వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ప్రజా వేదిక కూల్చివేతకు సంబంధించిన వీడియోని పోస్ట్ చేస్తూ, ఫస్ట్ డిమాలిషన్ విల్ స్టార్ట్ ఫ్రం దిస్ బిల్డింగ్ అంటూ జగన్ చెబుతున్న మాటలలను చంద్రబాబు షేర్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ పాలనపై సెటైర్లు వేశారు. “అవును.. మొదటి రోజు మీరు చెప్పిన దానిని మీరు, మీ ప్రభుత్వం పరిపూర్ణంగా అనుసరిస్తున్నాయి. విధ్వంసం వైపు ఏపీ ప్రయాణం దీనితో ప్రారంభమైంది. మీ క్రూరమైన పర్యవేక్షణలో 5వ సంవత్సరం వరకు కొనసాగుతుంది” అని చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు.


# ఇండియా గేట్ వద్ద నిరాహార దీక్ష చేపడతాం: రెజ్లర్లు



న్యూఢిల్లీ : రెజ్లర్లు ఆందోళనను మరింత ఉధృతం చేశారు. తమ మెడల్లో అలంకరించిన పతకాలకు విలువ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పతకాలను హరిద్వార్‌లోని గంగానదిలో ముంచేసి, ఇండియా గేట్ వద్ద నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ప్రముఖ రెజ్లర్ సాక్షి మాలిక్ ట్విట్టర్ వేదికగా ఈ విషయం స్పష్టం చేశారు. ఈ మెడల్స్ తమకు జీవనాధారమని, ఇవే తమ ఆత్మలని ఆమె పేర్కొన్నారు. ఇవి లేకుంటే తమకు జీవితాలకు అర్థం లేదని అన్నారు. కానీ ఇప్పుడు వాటిని ఎందుకు సాధించామా అని అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని ఇవ్వాలనే ఆలోచన మరణంతో సమానమని, కానీ ఆత్మాభిమానాన్ని చంపుకుని జీవితాంతం రాజీపడుతూ బ్రతకలేమని అన్నారు. గంగా నదిలో వాటిని ముంచేసిన తర్వాత, ఇండియా గేట్ వద్ద నిరాహార దీక్ష చేపడతామని చెప్పారు. రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలంటూ వినేశ్ ఫోగట్, సాక్షి మాలిక్, భజరంగ్ పునియా సహా పలువురు టాప్ రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద గత నెలరోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. ఆదివారం నూతన పార్లమెంట్ భవనం ఎదుట నిరసన తెలిపేందుకు వెళుతున్న రెజ్లర్లపై ఢిల్లీ పోలీసులు విరుచుకుపడ్డారు. రెజ్లర్లను జంతర్ మంతర్ నుండి ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా అథ్లెట్లపై ఢిల్లీ పోలీసులు అరాచకంగా వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## బీజేపీ ఎంపీ సుజనా చౌదరికి ఝులక్..

### మెడికల్ కాలేజీ గుర్తింపు రద్దు..



ఢిల్లీ: బీజేపీ ఎంపీ సుజనా చౌదరికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఝులక్ ఇచ్చింది. సుజనా చౌదరీకి చెందిన మెడిసిటీ మెడికల్ కాలేజీ గుర్తింపును నేషనల్ మెడికల్ కౌన్సిల్ రద్దు చేస్తూ మంగళవారం నిర్ణయం తీసుకుంది. 2023 - 2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ నిలిపివేస్తున్నట్లు ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మెడిసిటీ మెడికల్ కాలేజ్‌లో 2023–24 అడ్మిషన్లు నిలిపివేయాలని ఆదేశించింది.

## అన్నదాతకు ఏటా రూ.12,000..

### షిండే సర్కార్ కీలక ప్రకటన



ముంబై: ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని మహారాష్ట్ర ప్రభుత్వం మంగళవారంనాడు ఒక కొత్త ఆర్థిక పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద రాష్ట్రంలోని కోటి మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ. 6,000 చెల్లిస్తుంది. ఇంతే మొత్తంలో మరో రూ. 6,000 కేంద్ర అందించాలని నిర్ణయించింది. దీంతో మహారాష్ట్ర రైతులు ఏటా రూ. 12,000 పొందుతారు. ఈ మొత్తం నేరుగా రైతుల అకౌంట్లలోకి జమ అవుతాయి. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అధ్యక్షతన సోమవారంనాడు సమావేశమైన మంత్రివర్గం.. ‘నమో షెత్కారి మహాసన్మాన్ యోజన’ కింద ఈ పథకాన్ని ఆమోదించింది. సమావేశానంతరం క్యాబినెట్ నిర్ణయాన్ని షిండే మీడియా ముందు ప్రకటించారు. క్యాబినెట్ సమావేశంలో రైతుల కోసం నిర్ణయం తీసుకున్నాం. రైతులకు ఏటా రూ. 6,000 ఇవ్వాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంతే మొత్తంలో రైతులకు ఏటా రూ. 6000 ఏటా అందిస్తుంది” అని షిండే తెలిపారు. కాగా, కోటి మందికి పైగా రైతులు ఇందువల్ల లబ్ధి పొందుతారని ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. ఆర్థిక మంత్రిగా కూడా ఉన్న దేవేంద్ర ఫడ్నవిస్ 2023–24 బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించారు.

## ఉద్ధవ్ శివసేనలో తీవ్ర అశాంతి...

### ఫడ్నవిస్ సంచలన వ్యాఖ్యలు



ముంబై: ఉద్ధవ్ థాకరే సారథ్యంలోని శివసేనపై బీజేపీ సీనియర్ నేత, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మంగళవారంనాడు సంచలన వ్యాఖ్యలు చేశారు. ముగ్గురు నలుగురు వ్యక్తుల కారణంగా ఉద్ధవ్ థాకరే శివసేనలో తీవ్ర అశాంతి నెలకొందని అన్నారు. ఆ వ్యక్తులెవరనేది ఆయన చెప్పడానికి నిరాకరించారు. త్వరలోనే ఆ విషయాలు బయటకు వస్తాయని, అందరికీ తెలుస్తుందని, ఇప్పుడే దాని గురించి తాను మాట్లాడటం సరికాదని మీడియాతో మాట్లాడుతూ ఆయన చెప్పారు. శివసేన పార్టీ పత్రిక ‘సామ్నా’లో వచ్చిన సంపాదకీయంపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఫడ్నవిస్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**‘సామ్నా’ ఏమి చెప్పింది?**

ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన 22 మంది ఎమ్మెల్యేలు, తొమ్మిది మంది ఎంపీలు తమతో సంప్రదింపులు సాగిస్తున్నట్టు ‘సామ్నా’ సంపాదకీయ పేర్కొంది. బీజేపీ అనుసరిస్తున్న సవతి తల్లి వైఖరితో ఈ 22 మంది ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, షిండే వర్గంలోని మెజారిటీ ఎమ్మెల్యేలు, ఎంపీలు అనిశ్చితితో కొట్టుమిట్టాడుతున్నారని ఆ సంపాదకీయం రాసింది. ఆసక్తికరంగా, శివసేన వ్యవస్థాపక దినోత్సవం జూన్ 19న జరగనుండటంతో ఇటు షిండే వర్గం శివసేన, ఉద్ధవ్ థాకరే వర్గం తమ బలాన్ని ప్రదర్శించుకునేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.



# గిరిజన్ల ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కలిపిస్తాం: లేపాక్షి చైర్ పర్సన్ విజయలక్ష్మి...

మచిలీపట్నం మే 30 ప్రజాపాలన :హస్త కళాకారులను ప్రోత్సహించి వారి కుటుంబాలలో సంతోషాలను చూడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిశ్చయమని, ఆయన ఆదేశాల మేరకు రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్( లేపాక్షి) చైర్ పర్సన్ బడిగించల విజయలక్ష్మి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వైఎస్ఆర్సిపి నాయకులు బడిగించల చంద్రమౌళి లు మూడు రోజులపాటు, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలోని గిరిజన గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. నేరుగా గిరిజన హస్త కళాకారుల తో( అడవి పుత్రులు) సమావేశమై వారు చేతులతో తయారు చేస్తున్న వివిధ రకాల వస్తువులను చూసి ఆశ్చర్యచికుతులయ్యారు. అనేక రకాల వస్తువులను వారు వెదురుతో తయారు చేసి స్వయంగా చూపించారు. గిరిజనులు తయారు



చేస్తున్న వస్తువుల్లో బియ్యం చాటల దగ్గర్నుంచి, సంపన్నులు ఉపయోగించడానికి ఖరీదైన, ఆకర్షణీయమైన వెదురుతో తయారు చేసినటువంటి సోఫా సెట్లు, లివింగ్ రూమ్ లు, వివిధ రకాలైన కుర్చీలు ఆకర్షణీయంగా ఉన్నాయని లేపాక్షి చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు. దట్టమైన అటవీ గ్రామాలలో కాలినడకన పర్యటించి గిరిజన, కోయ్యలు, కొండ రెడ్డులు, హస్త కళాకారులను కలుసుకోవటం జీవితంలో మరపురాని అద్భుతమైన అనుభూతిని ఇచ్చాయని ఆమె అన్నారు. ఎంతో నేర్పుగా, నైపుణ్యంగా ఆ హస్తకళాకారులు చేతులు కదులుతుంటే ఆశ్చర్యంగా అలాగే చూస్తూ ఉండిపోయా మని విజయలక్ష్మి వివరించారు. పులి రామన్నగూడెం, గడ్డ పల్లి , తంగేడు కొండ, కళ్ళు మామిడి, ధార్వాడ, వోరింక, వేలూరు పాడు, తెల్లపల్లి, పేరంటాలపల్లి, బల్లపల్లి, కోయిదా, శివకాశి పురంతో పాటు ఇంకా గిరిజనులు నివసించే పలు గ్రామాల్ని పర్యటించమని చెప్పారు. తాము పర్యటించిన ఆయా పల్లెల్లో గిరిజనులు, బోయలు,కొండ రెడ్డిలు తదితరులు తమ పై చూపిన ఆదరణను ఎన్నటికీ మర్చిపోలేమని అన్నారు. గిరిజన మహిళలతో కలిసి రేలా నృత్యం ( ఆదివాసీ నృత్యం) చేయడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు .గిరిజన మహిళలతో కలిసి రాత్రులు నేల మీద కూర్చుని సహబంతి భోజనాలు చేయటం ఎప్పటికీ గుర్తుండి పోతుందని ఆమె అన్నారు. జగనన్న మహిళా ఆర్టిజాన్ గ్రూప్ గిరిజనులు తాము ఉత్పత్తి చేస్తున్న కళారూపాలకు మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారని, వారి కోరికను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కూలంకషంగా వారి జీవన విధానాన్ని , కష్టపడే తత్వాన్ని కలిసి వివరిస్తామని విజయలక్ష్మి అన్నారు.ప్రతి జిల్లా ప్రధాన కేంద్రాల్లో వైయస్సార్ హ్యాండీక్రాఫ్ట్ బజార్లో ను ఏర్పాటు చేసి,గిరిజన ఉత్పత్తులను విక్రయించే ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నారని వారికి చెప్పామని చెప్పారు. అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత,చేదోడు, ఆసరా, పెన్షన్ వంటి జగనన్న పథకాలు తమకు అందుతున్నాయని వారు సంతోషంగా చెప్పారని విజయలక్ష్మి చెప్పారు. అగరబత్తులు, పుట్టతేనె, వెదురుతో వివిధ రకాల గృహోపకార అలంకరణలు, మామిడి, చింత, కూరగాయలతో పూరగాయలు,అడ్డాకుల తో విస్తర్ల తయారీ మొదలగు వాటిని వారు తయారు చేస్తున్నారు. తాము తయారు చేస్తున్న వీటన్నిటినీ లేపాక్షి ఎంపోరియం ల ద్వారా విక్రయించే ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ మూడు రోజుల పర్యటనలో విజయలక్ష్మి, చంద్రమౌళి లతోపాటు విజయవాడ 1 వ డివిజన్ కార్పొరేటర్ వుద్దంటి సురేష్, వైటిసి మేనేజర్ రాజు, ముంజులూరు సర్పంచ్ ముక్క రెడ్డి , చింతలూరు సర్పంచ్ కొండారెడ్డి, గిరిజన, కోయల నాయకులు మారయ్య, శారదా రెడ్డి, సేవా కార్యక్రమాల నిర్వాహకురాలు కట్టా లక్ష్మి, ఆయా గ్రామాల సచివాలయాల వాలంటీర్లు తమ పర్యటనలో పాల్గొన్నారని విజయ లక్ష్మి చెప్పారు.

# చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో తో వైసీపీ నేతలకు దిమ్మ తిరిగింది

## పల్నాడు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

పల్నాడు జిల్లా .నరసరావుపేట. మే 30 ( ప్రజా పాలన ప్రతినిధి.): చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోతో వైసీపీ నేతలకు దిమ్మ తిరిగి బొమ్మ కనపడుతుంది. మతిభ్రమించి నోటికి వచ్చినట్లు వాగుతున్నార ని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం విలేకరులతో జీవి ఆంజనేయులు మాట్లాడుతూ మాట్లాడు తూ తమ శాఖలు సక్రమంగా వెలగబెట్టలేని మంత్రులు చంద్రబాబు నాయుడిపై పడి ఏడ్వటం సిగ్గుచేటు , మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోతో వైసీపీ నేతలు మైండ్ బ్లాక్ అయ్యి గింగిరాలు తిరుగుతున్నారని, అందుకే చంద్రబాబు, లోకేష్ పై పిచ్చి వాగుడు వాగుతున్నార ని అన్నారు.చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోతో వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది, శాఖలను గాలికి వదిలేసిన మంత్రులు నోటికి పని చెబుతూ కారుకూతలు కూస్తున్నారు. టిష్యూ పేపర్ లాంటి వైసీపీ మ్యానిపెస్టోను ప్రజలు ఏనాడో చించేశారు. అంబటి రాంబాబు మంత్రిగా ఏం చేశారు? పోలవరం డీపీఆర్ ఆమోదించటం చేతకాదు, నిర్వాసితులకు ఇళ్లు కట్టలేదు, పరిహారం ఇచ్చే దమ్ము లేదు కానీ సిగ్గులేకుండా చంద్రబాబు గురించి మాట్లాడుతారా? మృతుల కుటుంబాలదగ్గర వాటాలు అడిగిన నీచచరిత్ర అంబటిది, మంత్రిగా ఏనాడైనా ఏ ప్రాజెక్టు దగ్గరకైనా వెళ్లి సమీక్ష చేశారా? పోలవరంకు ఎన్ని గేట్లుంటాయో తెలుసా? సుజల స్రవంతి అడ్రస్ ఎక్కడుందో ఆయనకు తెలుసా? సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్లు ఖర్చు చేసింది చంద్రన్న. పోలవరం 70 శాతం పూర్తి చేసి, రూ16 వేల కోట్ల లోటు బడ్జెట్ లో సైతం రూ. 3 లక్షల కోట్ల సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రన్నదే. పేదల్ని ధనవంతుల్ని చేస్తామంటే వైసీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారు? చంద్రబాబు నాయుడు కట్టిన ఇళ్లను పేదలకు పంచకుండా పాడుపెట్టిన నీచుడు జోగి రమేష్. ఇబ్రహీం పట్నం పవర్ ప్లాంట్ బూడిదను అమ్ముకోవటం తప్ప మంత్రిగా ఆయన చేసిందేంటి? జగన్ బీసీ సబ్ ప్లాన్ నిధులు రూ. 75 వేల కోట్లు దారి మళ్లించారు, రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి 16800 బీసీలను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు కాకుండా ద్రోహం చేశారు. నాలుగేళ్లలో 26 మంది బీసీలను పొట్టన పెట్టుకున్నారు. బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నోరెత్తలేని జోగి రమేష్ మా మ్యానిఫెస్టో గురించి మాట్లాడటం సిగ్గుచేటు. మంత్రి కాకాణికి కోర్టు ఫైళ్లు దొంగతనం చేయటంపై ఉన్న అవగాహన అగ్రకల్చర్ మీద లేదు. రైతుల నుంచి ఎంత ధాన్యం కొన్నారో, రైతులకు ఏం ఒరగబెట్టారో శ్వేతపత్రం విడుదల చేయగలరా? కల్తీ మద్యంతో మహిళల తాళిబొట్లు తెగుతుంటే మాట్లాడలేని వ్యక్తి సాక్షి స్క్రిప్ట్ చదువుతున్నారు. వచ్చే ఎన్నికల్లో మేరుగ నాగార్జునకు



వేమూరులో డిపాజిట్లు కూడా రావు, అందుకే ఎమ్మెల్సీ సీటు కోసం చంద్రన్నపై ఇప్పటి నుంచే ఆరోపణలు చేస్తున్నారు. సాంఘిక సంక్షేమ మంత్రిగా అట్లర్ ఫ్లాప్ నువ్వు. చంద్రబాబు నాయుడు 5 ఏళ్లలో పరిశ్రమల ద్వారా ప్రత్యక్షంగా 5.13 లక్షల ఉద్యోగాలు, పరోక్షంగా 10 లక్షల ఉద్యోగాలిచ్చారని వైసీపీ మంత్రే శాసనమండలిలో చెప్పింది మర్చిపోయారా? కొడాలి నాని కాపుల్ని, ఎస్సీ,బీసీ అన్ని వర్గాల్ని బూతుల్ని తిడుతున్నారు. ఒక్క చాన్స్ పేరుతో ప్రజల్ని కోలుకోలేని చాన్స్ లేకుండా చేసిన వ్యక్తి జగన్ . సంపద సృష్టించి సంపద పంచి సంక్షేమ పథకాలు ఎలా ఇవ్వాలో తెలిసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు.మా మ్యానిఫెస్టో వెబ్ సైట్ లో లేదంటున్నారు, మా మ్యానిఫెస్టో పేద ప్రజల గుండెల్లో ఉంది. అందుకే చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు. మా సభలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు, ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చి దగా చేసిన వైసీపీకి కాలం చెల్లింది ని జీవి ఆంజనేయులు అన్నారు.

## చేనేత ప్రముఖులు మాచర్ల మోహనరావు కు డాక్టరేట్



చీరాల, మే 30, ప్రజాపాలన : వ్యవసాయ రంగ సంక్షోభం - రైతుల ఆత్మహత్యలు అను అంశంపై, చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ జాతీయ చేనేత నాయకులు మాచర్ల మోహనరావు చేసిన పరిశోధనకు గాను, డాక్టరేట్ దక్కింది. ప్రకాశం - అనంత పురం జిల్లాల్లోని రైతుల ఆత్మహత్యలపై జరిపిన పరిశోధన కు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు మాచర్ల మోహనరావుకు పి హెచ్ డి ని ప్రదానం చేశారు. ఒంగోలు ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం, ప్రొఫెసర్ యన్.నిర్మలామణి ఈ పరిశోధనకు గైడ్ చేశారు. వాణిజ్య - ఆహార పంటలు పండించే రైతులలో జరుగుతున్న ఆత్మహత్యలలో, ఎక్కువ మంది ఏ విధమైన పంటలు పండించే రైతులు, బలవంతపు ఆత్మహత్య లకు గురవుతున్నారో పరిశోధనలో స్పష్టం చేశారు. ఏ ఏ కులాల రైతులు ఎక్కువగా, ఆత్మహత్యలకు గురవుతున్నారో పరిశోధనలో వివరించా రు. ఈ పరిశోదనలో రైతు ఆత్మహత్యలకు, అధిక వడ్డీ రేట్లుకు ఋణం తీసుకోవడం, వ్యవసాయ పెట్టుబడికి, పండిన దిగుబడి పంటపై వచ్చే ఆదాయం సరిపోక అప్పుల పాలవడం, జాతీయ, గ్రామీణ బ్యాంక్ లలో పేద రైతులకు, పంట ఋణాలు ఇచ్చేందుకు ఉన్న కఠిన నిబంధన లు, కౌలు రైతులకు బ్యాంక్ రుణాలు ఇవ్వకపోవడం, నాసిరకం విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు మొదలగునవి, రైతుల ఆత్మహత్య లకు ప్రధాన కారణం అని పరిశోధనలో వెల్లడించారు. ఈ పరిశోధనను ఆమోదించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వారు పి హెచ్ డి డిగ్రీ ని ప్రదానం చేశారు.

## ప్రజల గుండెల్లో కొలువైన ముఖ్యమంత్రి జగన్.. వైసిపి చీరాల ఇంచార్జి వెంకటేష్

చీరాల, మే 30, ప్రజాపాలన : పేద, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజలందరి గుండెల్లో కొలువైన, దైవ సమానులు ఇద్దరే ఇద్దరని, ఒకరు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాగా, మరొకరు ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్



జగన్మోహన్ రెడ్డి అని, వైయస్సార్సీపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.యస్.జగ న్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టి, నాలుగే ళ్ళు నిండిన సందర్భంగా, చీరాల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో, వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం వెంక టేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా, ప్రజా సంక్షేమమే పరమావధిగా, పార్టీలకతీతంగా, అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రజా సంక్షేమ పథకాలను అందించిన ఘనత, కేవలం ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని వెంకటేష్ స్పష్టం చేశారు. రాజకీయ చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో, 151 స్థానాలలో విజ యం ఢంకా మోగించి, వినూత్న చరిత్రకు శ్రీకారం చుట్టిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి కి మాత్రమే దక్కుతుందన్నారు. గాంధీ కలలుగన్న స్థానిక పాలనను, సచివాలయ వ్యవస్థ రూపంలో తెచ్చి, ప్రభుత్వ సేవలను ప్రజల గడప వద్దకు చేర్చి చరిత్ర సృష్టించారన్నారు. నాలుగేళ్లుగా ఇచ్చిన మాట తప్పకుండా, ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని అందజేస్తూ, ముఖ్యమంత్రి జగన్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా, ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి, అండగా నిలవాల్సిన బాధ్యత, అత్యధిక మెజారిటీతో మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తొ లుత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్‌బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 100 పాటలతో ఎన్‌టిఆర్‌కు నివాళ్ళు అర్పించిన ఘంటసాల స్మారక సంగీత కళాపీఠం



గుడివాడ : తెలుగు సినీ ఆకాశంలో రారాజుగా వెల్గుందిన నందమూరి తారకరామరావు శత జయంతిని పురష్కరించుకుని ఘంటసాల స్మారక సంగీత కళాపీఠ సంఘం అధ్యక్షా, కార్యదర్శులు పసుపులేటి శ్రీనివాసరావు, కంచనపల్లి సుబ్రహ్మణంల అధ్వర్యంలో ఎన్‌టిఆర్ శత సిని గానామృతాన్ని ప్రజలుకు వినిపించారు. స్థానిక ఎన్‌జివో హోమ్‌లో ఘంటసాల స్మారక సంగీత కళాపీఠ సంఘం అధ్వర్యంలో గాయానీ, గాయాకులు ఎం. మహాలక్ష్మి, ఎ.వి రమేష్, బి.జ్యోతిర్మయి, ఎస్. శ్రీనివాస్, ఎం.సత్యానాయరణ, ఎం.శ్రీనివాసరావు, డి.ఆనందరావు, ఎ.వెంకటరావులు అలపించిన ఎన్‌టిఆర్ పాటలు పలువురిని అకర్షించాయి.

## సత్యనారాయణపురంలో తెలికపాటి వర్షానికే నీళ్ళు ఇంటిలోకి వస్తునాయి వాటికి మోక్షం కల్పించడం మహప్రబో - జనసేన ఆర్‌కె



గుడివాడ : తెలికపాటి వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ఇళ్లల్లోకి నీరు చేరి ఎంతో మంది ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం బాదకరమాని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. బుధవారం స్థానిక సత్యనారాయణపురంలో వృద్ధురాలు ఇంటిలోకి వర్షాం నీటి వల్ల మునిగిపోవడంతో జనసేన నాయకుడు ఆర్‌కె వృద్ధురాలకి అసరాగా నిలిచి నీటిని తొలగించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ఒక మోస్తారు వర్షానికి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిండిపోయి ఇల్లల్లోకి నీరు చేరి అవస్థలు పడుతున్న ప్రజలను అదుకోవలన్నారు. దయచేసి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజ్ పూడికలు తీయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు.

## చిన్నారులు సైతం గంజాయికి అలవాటు పడడం భాదకరం: మాజీ మున్సిపల్ చైర్మన్ లంకాదాసరి



గుడివాడ : గుడివాడలో గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు అడ్డగా మారిందని, ఇప్పటివరకు యువతే మత్తు పదార్థాలకు బానిసలవుతుండగా నేడు ఎన్టీఆర్ స్టేడియంలో ఆరేళ్ల బాలురు సైతం మత్తులో చిత్తవుతు కనబడడం భాదకరమాని మాజీ మున్సిపల్ చైర్మన్ లంకాదాసరి ప్రసాదరావు, ఆర్ఎంపి వైద్యులు సాగిరాజు ఉదయభాస్కరాజులు అన్నారు. బుధవారం స్థానిక ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో ఆరేళ్ల నుండి 10 ఏళ్లలోపు ముగ్గురు బాలురు బోనో ఫిక్స్ పిలుస్తూ మత్తులోకి జారుకున్న ఘటన విస్మయానికి గురిచేసిందన్నారు. గుడివాడలో చిన్న, పెద్దా అనే తేడా లేకుండా గంజాయి, మత్తు పదార్థాల వినియోగం జరుగుతుందని, పోలీసులు గమనించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## కినౌచి 5- స్టార్ హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్ లతో బెంచ్ మార్క్ సెట్ చేసీన హాయర్ ఇండియా

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి మే 30,: గృహోపకరణాల ఉత్పత్తులలో ప్రపంచంలో అగ్రగామిగా నిలుస్తున్న సంస్థ పహాయర్ ఇండియా. హాయర్ అప్లయెన్సెస్ ఇండియా (హాయర్ ఇండియా) 14 ఏళ్ల పాటు మేజర్ అప్లయెన్స్ లో ప్రపంచంలోనే నంబర్ 1 బ్రాండ్ గా అవతరించింది. అంతేకాకుండా ఇప్పుడు హాయర్ వారి కినౌచి 5, ర హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్ 'ఏడాది ఉత్తమ వినూత్న ఉత్పత్తిగా అవార్డు పొందింది. ఈ ఏసి గదిని 20 రెట్లు వేగంగా చల్లబరుస్తుంది. అలాగే 60ో ఉష్ణోగ్రతల వద్ద కూడా అద్భుతమైన కూలింగ్ ను అందిస్తుందిఈ సందర్భంగా హాయర్ ఇండియా అధ్యక్షులు సతీష్ ఎన్.ఎస్ మాట్లాడుతు ఆయన మాట్లాడుతూ... "హాయర్ లో మేము బాగా రీసెర్చ్ చేసి లేటెస్ట్ టెక్నాలజీని కూడా అందిపుచ్చుకుని అత్యుత్తమ ఉత్పత్తులను తీసుకురావడంపై దృష్టి సారించాం. రెండు దశాబ్దాలుగా భారతీయ మార్కెట్లో ఉన్నాం. కినౌచి 5- స్టార్ హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్లను 'ఈ ఏడాది ఉత్తమ . ఉత్పత్తి'గా ప్రదానం చేస్తున్నందుకు మాకు గర్వంగా ఉంది జిల్తడ డఉతులు మా యొక్క నిబద్ధతకు నిదర్శనమన్నారు.

## తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్ద పేట హర్షం వ్యక్తం చేస్తూ చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం: ముఖ్యఅతిథిగా జ్యోతుల నెహ్రూ




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేటమే 30: మహానాడు లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మొదటి ఫేస్ మేనిఫెస్టో మహిళలకు పెద్దపీట వేయటంతో జగ్గంపేట నియోజకవర్గం మహిళలు జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేస్తు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వ అసమర్ధ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి మొదటి విడతగా మహిళలకు, రైతులకు ఒక అద్భుతమైన ప్రజా రంజక మేనిఫెస్టోను విడుదల చేయటం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి పదిహేను వేల రూపాయల చొప్పున తల్లులు ఖాతాలో జమ చేస్తారని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి నెలకు పదిహేను వందల రూపాయల చొప్పున వారి ఖాతాల్లో వేస్తారని, ప్రస్తుత ప్రభుత్వం లో గ్యాస్ 1200 రూపాయలకు పెరిగిపోవడంతో చాలామంది మహిళలు ఆర్థిక భారంతో గ్యాస్ కొనుగోలు చేయలేక కట్టెల పొయ్యిలతో వంట చేసుకుంటున్నందున మహిళల కష్టాన్ని దృష్టిలో పెట్టుకుని సంవత్సరానికి మూడు సిలెండర్లు ఉచ్ఛితంగా ఇస్తారని, రైతులకు సంవత్సరానికి అన్నదాత పథకం ద్వారా ఇరవై వేలరూపాయలు రైతుల ఖాతాల్లో వేస్తారని, ఈ నాలుగు సంవత్సరాల కాలంలో బి సి ల పై జరుగుతున్న దాడులు, కక్ష సాధింపులను దృష్టిలో పెట్టుకుని వెనుకబడిన కులాల రక్షణ కొరకు బీసీ రక్షణఅనే ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేటమండల మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి, రాష్ట్ర అంగన్వాడి ఉపాధ్యక్షురాలు పోలినాటి ధర్మానందకుమారి, మాజీ ఎంపిటిసి మండల నండ్ల పార్వతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, తుమ్మల సంధ్య, ఎల్లాటి అమ్మాజీ, గన్ రెడ్డి కనకరత్నం, దార్ల దుర్గాదేవి, కిర్లంపూడి ఎంపీటీసీ ఎస్ కుమారి, కిర్లంపూడి ఎంపిటిసి ఆళ్ల శ్రీలక్ష్మి, గుండుపల్లి సుజాత, ఆకుల అమ్మాజీ, జీరి రవణమ్మ, పోలేపల్లి అమ్మాజీ, తుండూరి అన్నపూర్ణ, గడదాసు సత్యవతి, పల్లా ఈశ్వరమ్మ, పల్లా వెంకటలక్ష్మి, పిడిమి నూకమ్మ, రాష్ట్ర నాయకులు ఎస్ వి ఎస్ అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు మారిశెట్టి భద్రం, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ మల్లాయిపాలెం టిడ్కో లేఅవుట్ లో ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల పర్యటన



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి. మల్లాయిపాలెం టిడ్కో లేఅవుట్ లో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎమ్మెల్సీ తలశిల రఘురాం, ఎమ్మెల్యేలు కొడాలి నాని, పేర్ని నాని, కలెక్టర్ రాజాబాబు, ఎస్పీ జాషువా, జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్, టిడ్కో అధికారులు మంగళవారం పర్యటించారు. సీఎం పర్యటన నేపథ్యంలో లే అవుట్ లో ఇటీవల చేసిన ప్రత్యేక ఏర్పాట్ల వివరాలను సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలచిన రఘురాంకు, ఎమ్మెల్యే కొడాలి నాని స్వయంగా వివరించారు. లే అవుట్ లో జరిగిన పనులపై సంతృప్తి వ్యక్తం చేసిన రఘురాం, నిర్దేశించిన సమయంలోపు ఇతర పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తొలుత ఉన్నట్లుండి భారీ వర్షం కురవడంతో టిడ్కో కార్యాలయంలో వేచి చూసిన నాయకులు వర్షం తీవ్రత కొద్దిగా తగ్గడంతో గొడుగులతోనే, లే అవుట్ లో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. గుడివాడ పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో, పలు శాఖల అధికారులతో కలెక్టర్ రాజబాబు, జాయింట్ కలెక్టర్ అపరాజిత సింగ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ పద్మావతి, మున్సిపల్ ,రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జె. కొత్తూరు గ్రామ శివారున సారా అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు



జె. కొత్తూరు: జె. కొత్తూరు గ్రామ శివారున కనకదుర్గమ్మ గుడి దగ్గర సారా అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి ఉన్నాడని వచ్చిన నమాచారం పై జగ్గంపేట ఎస్సై గారు తన సిబ్బంది వెళ్లి సారా అక్రమ రవాణా చేస్తున్న కేసు బోయిన పండు బాబు, %ం/శీ% కనకరాజు జె. కొత్తూరు గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్టు చేసి అతను వద్ద 20 లీటర్లు నాటు సారాయి ని స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తిపై జగ్గంపేట ఎస్సై గారు అయిన సిహెచ్ విద్యాసాగర్ కేసు నమోదు చేసి ఈ రోజు పెద్దాపురం కోర్టులో హాజరు పరుస్తామని జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ తెలియజేశారు

# సత్తెనపల్లిలో అంబటి మార్క్ అవినీతి బట్టబయలు.. రూ. 8.88 కోట్ల కుంభకోణం



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: ఇలాంటి అవినీతి కుంభకోణాలు బయటపెట్టిన జనసేన పార్టీ నాయకులకు జనసేన పార్టీ ఎల్లపుడు తోడుగా ఉంటుంది. స్థానిక మంత్రి అంబటి రాంబాబు గారు వెంటనే స్పందించకపోతే జనసేనపార్టీ ఉద్యమ కార్యాచరణ తీసుకుని ప్రజాక్షేత్రంలో ప్రజల తరఫున పోరాటం చేస్తుంది. ఎవ్వరూ పట్టించుకోకపోయినా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడడానికి జనసేన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఖబడ్దార్ బొర్రా వెంకట్ అప్పారావు జనసేన పార్టీ నాయకులు సత్తెనపల్లి నియోజకవర్గం.

మిత్రులారా!

గత నాలుగేళ్ళుగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కూడా అయిన అంబటి రాంబాబు అవినీతికి అంతూ పొంతూ లేకుండా పోతుంది. అందిన కాడికి దోచుకుకోవడమే అజండాగా పనిచేస్తున్నారు. అందులో భాగంగా తాజాగా రూ. 8.88 కోట్ల కుంభకోణం వెలుగుచూసింది.ది. 31-03-2023వ తేదీన స్థానిక సత్తెనపల్లి మున్సిపాలిటి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం NGT వారి సూచనల మేరకు "స్వచ్ఛంద-స్వచ్ఛ భారత్" అనే కార్యక్రమంలో భాగంగా సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (మురుగునీటిని శుద్ధిచేసే ప్లాంట్) ఏర్పాటు చేసుకునేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు, ఆ మేరకు ఫలానా సర్వే నంబర్లలో 4 ఎకరాలను 8.88 కోట్లకు కొనుగోలు చేయనున్నట్లు కౌన్సిల్ కి సమాచారం ఇచ్చారు. దీని తర్వాత 15 రోజులకి అదే సర్వే నంబర్ లో మున్సిపల్ చైర్-పర్సన్ భర్త చల్లంచర్ల సాంబశివరావుకి, అంబటి రాంబాబుకి సన్నిహితుడు, బినామీ అయిన సోము సురేష్ అనే వ్యక్తి ద్వారా రెండు ఎకరాలు కొనిపించి అతని ద్వారా మున్సిపాలిటీ కొనే విధంగా పథకాన్ని రచించారు.తొండలు కూడా గుడ్లు పెట్టని చౌడు భూమిని ఎకరా 2 కోట్ల 22 లక్షల చొప్పున ప్రతిపాదనలు రడీ చేశారు. కేంద్రప్రభుత్వం నుండి డబ్బులు జేబులో వేసుకోవచ్చని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఈ సమయం మేము అనగా 'జనసైనికులం' సదరు సర్వే నంబర్లు ఆధారంగా ECలు, నకళ్ళు తీసి పరిశీలించగా గుట్టు బట్టబయలయ్యింది. సదరు సోము సురేష్ అనే వ్యక్తి సత్తెనపల్లి పట్టణంలో చల్లంచర్ల సాంబశివరావు అండదండలతో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డట్టు మా విచారణలో తెలిసింది.ప్రజలు తినీ తినకా పైసా పైసా పోగుచేసి పన్నులు కడ్తుంటే ఈ రాబందులు ఈ విధంగా ప్రజాధనాన్ని పందికొక్కుల్లాగా దోచుకుతింటున్నారు. ఎవరూ అడిగేవాడు లేడని విచ్చలవిడితనంతో, దుర్మార్గంగా ప్రజాధనాన్ని మింగుతున్నారు. గతంలో "జగనన్న ఇళ్ళస్థలాల్లో" కూడా ఇదేవిధంగా అవినీతికి పాల్పడి రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల రూపాయలను తిన్నారు. మామూలుగా ప్రస్తుత మార్కెట్ రేట్ల ప్రకారం సదరు భూమి ఎకరా 20 నుండి 30 లక్షలు మాత్రమే ధర పలుకుతుంది. ప్రభుత్వ మార్కెట్ విలువే 40 లక్షలు ఉంది. కానీ ఎకరా 2 కోట్ల 22 లక్షలకు ప్రతిపాదనలు పంపారంటే వారి ధైర్యమేంది? ఎవ్వరూ అడిగేవారు లేరనేగా? సత్తెనపల్లి పట్టణం శివారులోనే అంత ధర లేదు. పైగా సదరు భూమికి ప్రక్కనే 5,6 ఎకరాలు ఎస్సైండ్ ల్యాండ్ ఉంది. రూపాయి ఖర్చు లేకుండా సదరు భూమిలో సదరు ప్లాంటుని నిర్మించుకోవచ్చు. అప్పుడు ప్రజాధనం వృధా కాదు. మంత్రి అంబటి రాంబాబు తక్షణమే ఈ విషయంపై స్పందించాలి. నిజంగా తన ప్రమేయం లేకపోతే వెంటనే సదరు అక్రమమైన, అన్యాయమైన ప్రతిపాదనలను ఉపసంహరించాలి.

లేనిపక్షంలో ఈ ఉదంతంపై జనసేనపార్టీ ఉద్యమ కార్యాచరణ తీసుకుని ప్రజాక్షేత్రంలో ప్రజల తరఫున పోరాటం చేస్తుంది. ఎవ్వరూ పట్టించుకోకపోయినా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడడానికి జనసేన ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఖబడ్దార్

# చంద్రబాబువి నిబద్ధతలేని హామీలు..: జంగా కృష్ణమూర్తి




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువి దౌర్భాగ్యపు ఆలోచనలని, నిబద్ధతలేని హామీలని, ఉచిత పథకాలను విమర్శించిన వాడివి రెండింతలు రెట్టింపు ఎలా చేస్తావంటూ లిశాసనమండలి సభ్యులు, మాజీ డిజిపి చంద్రగిరి ఏసురత్నంలి నిప్పులు చెరిగారు. మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో పట్టణంలో శ్రీ వెంకటేశ్వర గ్రాండ్ రెసిడెన్సీ నందు జరిగిన బలహీనవర్గాల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ విభాగం అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యేసురత్నం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యాన్ని కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేన్నారు మిర్చి యార్డ్ చైర్మన్ గా అవకాశం అందుకుంటున్న నిమ్మకాయల రాజనారాయణకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి అంబటి మాట్లాడుతూ నియోజకవర్గంలో నన్ను ఓడించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు పన్నగాలు పన్నుతున్నాయన్నారు. 2009లో నియోజకవర్గంలో పోటీ చేసి గెలుపొందిన, ఓటమిపాలైన అభ్యర్థులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, నిమ్మకాయల రాజనారాయణలు ఇద్దరు శక్తివంతంగా నా కుడి, ఎడమల గా ఉండి వైఎస్ఆర్సిపి ని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఇది వైఎస్ఆర్సిపి సత్తా అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆనాడు నిమ్మకాయలను వాడుకొని వదిలేస్తే ఈనాడు జగన్మోహన్ రెడ్డి ప్రధాన్యమైన పదవినిచ్చి సమచిత స్థానాన్ని కల్పించిన ఘనత వైఎస్ఆర్సిపి దేనన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఈ ప్రభుత్వం ప్రాధాన్యతను కల్పిస్తున్న తీరుకు అగ్ర కులాలే కుళ్లుకునే పరిస్థితి వచ్చిందన్నారు. లిజగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం పూరిస్తే ఆ శబ్దానికే తెలుగుదేశం పార్టీ చస్తుందన్నారు.లి రూ 25వేల కోట్ల డ్వాక్రా రుణమాఫీ చేయలేని వాడివి రెట్టింపు హామీలు ఎలా ఇస్తున్నామని దుయ్యబట్టారు. మళ్లీ ఫ్యాన్ తిరుగుతుందని, పేదవాడే గెలుస్తాడని స్పష్టం చేశారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు సామాజిక న్యాయం అమలు చేయడంలో 45 ఏళ్ల కుర్రాడు జగన్మోహన్ రెడ్డిని అనుసరించాల్సిన పరిస్థితి వచ్చిందని వివరించారు. గత నాలుగేళ్లుగా ఈ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అందించిన సంక్షేమాన్ని మీ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకె ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. సభకు అధ్యక్షత వహించిన జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బలహీనవర్గాలు నాయకత్వ లక్షణాలు మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిసి కులాలపై అధ్యయనం చేసి,, అన్ని బీసీ సామాజిక వర్గాలకు రాజ్యాధికార ప్రాధాన్యతను కల్పిస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి దన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికన జరగాలనే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని వివరించారు.మాజీ శాసనసభ్యులు ఎర్రం వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, గుంటూరు నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళి, పక్కాల సూరిబాబు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ముందుగా జగన్మోహన్ రెడ్డి తొలి సంతకం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిమ్మకాయల రాజనారాయణను బీసీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు నాయకులు ఘనంగా సన్మానించారు. మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబ శివరావు, పక్కాల సూరిబాబు, గుంటూరు నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళి, ఎంపీపీ తేలు కుట్ల రాజేశ్వరి, జెడ్పిటిసి సభ్యులు జూనెబోయిన హరీష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పెండెం బాబురావు, మండల కన్వీనర్లు భవనం రాఘవరెడ్డి, ఏపూరి శ్రీనివాసరావు, నక్క శ్రీనివాసరావు, ఎం జె ఆర్ లింగారెడ్డి, రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి , తుమ్మల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సిపి బిసి అనుబంధ సంఘాల నాయకులు

## 20సం॥ల గుడివాడ అభివృద్ధి ఇదేనా కొడాలి నాని మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : గుడివాడలో నేనే మొనగాడిని, ప్రజలను మోసం చేయడం నాకు తెలిసినంత ఎవరికి తెలియదు అనే చేప్పే నాని నీ 20సం॥ల పాలనలో గుడివాడ ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో బస్టాండు, సత్యనారాయణపురం, కాకర్లవీధులలో ఏవిధంగా మునిగిపోయాయో ఒక సారి రోడ్లు మీదకు వస్తే తెలుస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొడాలి నానిపై మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలో కురిసిన వర్షానికి సత్యనారయణపురం, కాకర్లవీధి, బస్టాండులో మొకాలు లోతు నీళ్ళలో రావి వెంకటేశ్వరరావు దిగి గుడివాడ అభివృద్ధి ఇదేనా అంటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని పశ్నించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత 20సం॥లుగా నేను గుడివాడకు అది చేశాను. ఇది చేశాను అంటు సొల్లు కబుర్లు చెప్పడం కాదన్నారు. నేను గుడివాడకు శాశ్వత ఎమ్మెల్యేను అని చెప్పే నీవు, గుడివాడను మాత్రం అభివృద్ధి చేయకుండ, రాష్ట్రంలోని నాయకులపై బురద జల్లే విధంగా వాళ్ళకి డియన్ఏ పరీక్షలు చేయండి, అంటూ బూతులు తిడితే చాలు అనుకుంటున్నావు. నీకు తర్వలోనే గుడివాడ ప్రజలు బుద్ధిచెబుతారన్నారు. నాకు ఒక్కసారి అవకాశం ఇస్తే గుడివాడను ఏవిధంగా అభివృద్ధి చేయాలో చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంద్రాజు సాంబశివరావు, పెద్దు వీరబద్రరావు, పట్టపు చిన్న, తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షులు గోవాడ శివ, జిల్లా యాదవ సాధికారిక అధ్యక్షులు నెరుసు కాశి, కొలవెను గోపాలకృష్ణ, నున్న పృథ్వి, రఫీ, లోయ విజయ్, దేవేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 31, మే 2023

# నాలుగేళ్లలో నలభై ఏళ్ళు వెనక్కి!

ఎన్నోఆదర్శాలు, సూక్తి ముక్తావళులు వినిపించి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నేటికి నాలుగేళ్లు. మాటలు కోటలు దాటాయి తప్ప చేతలు గడప దాటలేదు. ఆ యాత్రా ఈ యాత్రా అంటూ ఏళ్ల తరబడి జనంలో తిరిగిన జగన్‌ను చూసి జనం జాలిపడి ఓట్లు వేసి గెలిపించారు. అధికారంలోకి వచ్చిన జగన్ అన్నిటిని తుంగలో తొక్కారు. స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ ఆడిన జగన్నాటకంలో ఆంధ్రప్రదేశ్ అధోగతి పాలయింది. తిరుగులేని ప్రజాదరణతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి కక్షలు, కార్పణ్యాలతో అధికార దుర్వినియోగాన్ని పతాకస్థాయికి చేర్చారు. సంపూర్ణంగా వ్యవస్థలను విధ్వంసం చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రత్యర్థులను నిత్యం వేటాడారు. మూడు రాజధానులను తెర మీదకు తెచ్చి రాజధాని అమరావతిని చంపేశారు. అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా చేసి రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చేశారు. మాట తప్పను అంటూనే పదే పదే నాలుక మడత వేశారు. అవినీతికి తావులేని పాలన అందిస్తానని చెప్పి అవినీతిని వ్యవస్థీకృతం చేశారు. గిట్టని వారి పైకి జేసీబీ, ఏసీబీ, పీసీబీలను ప్రయోగించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అని గత ప్రభుత్వాన్ని విమర్శించిన జగన్‌రెడ్డి, అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అనే మత్తులో సమస్త పన్నులు పెంచి పేద ప్రజల నడ్డి విరిచారు. నాలుగేళ్లలో నవ్యాంధ్రను సంపూర్ణంగా సర్వనాశనం చేశారు. ఒక అసమర్ధుడు, అవినీతిపరుడు రాజ్యం ఏలితే ఎన్ని అనర్ధాలు చోటు చేసుకొంటాయో, అరాచకశక్తులు ఏ విధంగా చెలరేగిపోతాయో, ప్రజలు ఏ విధంగా దోపిడీకి గురి అవుతారో నాలుగేళ్లుగా రాష్ట్రంలో సాగుతున్న పరిపాలనే ఉదాహరణ. గుండాలు, రౌడీషీటర్లు, హంతకులు, వైన్ మాఫియా, మైన్ మాఫియా, శాండ్ మాఫియా కలిసి పొలిటికల్ మాఫియాగా ఆవిర్భవించి ప్రజా సంపదను ఏ విధంగా కొల్లగొడుతున్నారో చెప్పడానికి జగన్ పాలనే దృష్టాంతం. ఎన్నికలముందు డొక్కు కార్లకు గతిలేని వారు నేడు విదేశాల్లో పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదిగారు. పెట్టుబడులు, ఉపాధి, సంక్షేమం, పాలనను రివర్స్ చేశారు. నాలుగేళ్లలో ప్రజలకు, రాష్ట్రానికి చేసిన నాలుగు మంచి పనులు చెప్పే పరిస్థితి జగన్‌కు లేదు. డొల్ల పరిపాలనలో ప్రజలు గుల్ల అయ్యారు. అస్తవ్యస్తం అయిన ఆర్ధిక పరిస్థితిబీ పేరుకుపోయిన నిరుద్యోగంబీ పడకేసిన అభివృద్ధిబీ రాష్ట్రం వైపు చూడని పెట్టుబడిదారులుబీ విద్య, వైద్యం, వ్యవసాయం, నీటిపారుదల, మౌలిక సదుపాయాల కల్పన నిర్వీర్యం. దళితులపై దాడులుబీ మహిళలపై అత్యాచారాలు, హత్యలుబీ పోలీసులు వేధింపులుబీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాలరాయడంబీ రూ.10 లక్షల కోట్లు దాటిన అప్పులుబీ అంతులేని అవినీతిబీ అనేక సంక్షేమ పథకాలు రద్దు, మీడియా అణచివేత- దాడులు సొంత మీడియాకు రాష్ట్ర ఆదాయం దోచి పెట్టడం, న్యాయవ్యవస్థపై విషం కక్కడం వంటి చర్యలతో నవ్యాంధ్ర నాశనమైంది. రూ.10 లక్షల కోట్లు అపులు తెచ్చినా, ప్రజలపై వివిధ రూపాల్లో రూ.90 వేల కోట్ల పన్నుల భారం మోపినా కొత్తగా సృష్టించిన ఆస్తి ఒక్కటీ లేదు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో లక్షా 50వేల కోట్ల అప్పులు చేస్తే, వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లలో రూ.10లక్షల కోట్ల అప్పులు చేసింది. విభజన విధ్వంసం కన్నా జగన్ ప్రభుత్వం చేసిన వినాశనం అతి పెద్దది. జగన్ అధికారం చేపట్టే నాటికి రాష్ట్ర వృద్ధి రేటు 11.2 శాతం ఉండగా, వైసీపీ నాలుగేళ్లలో వృద్ధిరేటు 6 శాతానికి పడిపోయింది. జగన్ ప్రభుత్వం చెప్పే వృద్ధి రేటు అదనంగా అప్పులు తెచ్చుకోవడానికి తప్ప రాష్ట్రాన్ని ఉద్ధరించేది కాదు. ఈ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రానికి చేసిన మేలు ఏమిటో, అంశాల వారీగా చేసిన అభివృద్ధి - అప్పులపై శ్వేతపత్రాలతో ప్రజలకు జగన్ వివరించాలి. వందల కోట్లు ఖర్చు పెట్టి పత్రికల్లో అబద్ధాల ప్రకటనలు ఇవ్వడం కాదు, ధైర్యం వుంటే శ్వేతపత్రాలు విడుదల చేసి తాను చేసిన మేలు ఏమిటో ప్రజలకు తెలపాలి. బడుగు-బలహీన వర్గాల వారి కోసం టీడీపీ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి జగన్ ప్రభుత్వం మంగళం పాడింది. ఆ పథకంపై ఆధారపడిన నిరుపేద విద్యార్థుల భవిష్యత్‌పై పీటముడి పడింది. గతంలో ఉన్న అనేక సంక్షేమ పథకాలకు ప్రస్తుత ప్రభుత్వం కోత పెట్టింది. అభయహస్తం నిధులు రూ.2,118 కోట్లు దారి మళ్లించారు. డ్వాక్రా పొదుపు సొమ్ము రూ.8,700 కోట్లు దారి మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో డ్వాక్రా సంఘాలు అభివృద్ధి చెందాయి. డ్వాక్రా గ్రూపులకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ రాయితీ ఇస్తానని పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక రూ.3 లక్షలకు కుదించారు. దీంతో ఒక్కో గ్రూప్‌నకు చేకూరాల్సిన లబ్ధి రూ.30 వేలకు తగ్గిపోయింది. 45 ఏళ్లకు మహిళలకు పెన్షన్ ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక చేయూత అంటూ నాలుగువిడతల్లో రూ.75 వేలు ఇచ్చి పెన్షన్ ఎగ్గొట్టారు. మహిళలకు సెంటు స్థలం ఊరికి దూరంగా కొండలు, గుట్టలు, శ్మశానాల దగ్గర కేటాయించారు. నాలుగేళ్లలో 9.40 లక్షల కోట్ల బడ్జెట్‌లో మహిళలకు ఖర్చు చేసింది రూ.19,178 కోట్లు, అంటే 2.04 శాతం మాత్రమే. చంద్రబాబు ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్లకు రూ.6300 మేర వేతనాలు పెంచితే, జగన్ సర్కారు రూ.1000 పెంచి చేతులు దులుపుకొంది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి నిధులన్నిటినీ నవరత్నాలకు మళ్లించి అందరికీ ఇచ్చినట్లే ఎస్సీ, ఎస్టీలకు కూడా ఇస్తున్నారు. వాస్తవం ఇలా ఉంటే ఎస్సీ ఉపప్రణాళికను అమలు చెయ్యడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచినట్టు ప్రచారం చేసుకొంటున్నారు. నిజానికి, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పోస్టుమెట్రిక్, ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్పులేవీ రాష్ట్రంలో విద్యార్థులకు అందడం లేదు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసమంటూ జగనన్న విద్యాదీవెన, కొంతమంది వసతి ఖర్చుల కోసమంటూ జగనన్న వసతి దీవెనను ఆర్భాటంగా ప్రకటించి అరకొరగా అమలు చేస్తున్నారు. గ్రామ సచివాలయాలను ఏర్పాటుచేసి పంచాయతీ వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. పంచాయితీల నిధులు గుంజుకొని సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారని అధికార పార్టీ సర్పంచ్‌లు సైతం గగ్గోలు పెడుతున్నారు. సచివాలయాల వ్యవస్థ తెచ్చిన తర్వాత సర్పంచ్‌లకు కూర్చునేందుకు గ్రామాల్లో సీటు లేదు. ఊళ్లో పరపతి లేదు. సొంత పార్టీ కార్యకర్తలు మూడు లక్షల మందిని వలంటీర్లుగా నియమించుకుని వారు లేకుండా పేదలకు ఏ పనులు జరగవన్న సంకేతాలు పంపారు. జాతి సర్వతోముఖాభివృద్ధికి ప్రాణాధారమైన పోలవరంపై నీలినీడలు కమ్ముకొన్నాయి. పోలవరానికి కేంద్రం భారీగా నిధులు కోతపెట్టినా నిలదీయకుండా కేంద్రం ముందు మోకరిల్లింది జగన్ ప్రభుత్వం. నాలుగేళ్లుగా రాష్ట్రంలో సాగునీటి రంగం పడకేసింది. వైసీపీ టెర్రరిజం పాలన మూలంగా పారిశ్రామిక రంగం పూర్తిగా పడకేసింది. అనేక పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు తరలిపోయాయి. రాష్ట్రంలో చదువు కొన్న యువతకు ఉద్యోగ అవకాశాలు లేవు. ప్రత్యేక హోదా సాధించి లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల ముందు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన జగన్ నిరుద్యోగుల్ని దగా చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు వచ్చే పరిస్థితి లేదు. విభజన హామీలు, నిధుల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టారు. విభజన చట్టం వచ్చి తొమ్మిదేళ్లు దాటింది, మరి కొన్ని నెలల్లో చట్టంలోని చాలా అంశాలకు నిర్దేశించిన గడువు ముగుస్తుంది. ఇప్పుడు కూడా కేంద్రంపై పోరాడకపోతే రాష్ట్రానికి జరిగే నష్టానికి బాధ్యత ప్రభుత్వానిదే.

# బీసీలకు బీజేపీ రాజకీయ అవకాశం కారాదు!




తెలంగాణలోని కాపులు, పెద్ద బీసీ కులాలు బీజేపీ జాతీయవాదాన్ని ఒక రాజకీయ అవకాశంగా తీసుకుని రాష్ట్రంలో రాజకీయంగా ఎదగాలన్న నిర్ణయానికి వచ్చినట్టు కనిపిస్తోంది. ఈ రకమైన ఆలోచన తెలుగు రాష్ట్రాల్లో కొత్తదేమీ కాదు. గతంలో ఆయా ఆధిపత్య కులాలు ఏదో ఒక వాదాన్ని ఆసరాగా చేసుకుని రాజకీయంగా బలపడ్డాయి. ఆధునిక రాజకీయాలు మొదలయ్యాక ఆంధ్ర-తెలంగాణలోని రెడ్డి కులస్థులు తెలుగు ప్రజల ఐక్యత నినాదంతో విశాలాంధ్రలో తమ రాజకీయ ఆధిపత్యాన్ని స్థాపించుకున్నారు. కమ్మ కులస్థులు 1982లో తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకున్నారు. అదనుకోసం ఎదురు చూస్తున్న వెలమ కులస్థులకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరంగా లభించింది. తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను తమ నాయకత్వంలో తెచ్చుకుని కొత్త రాష్ట్రంలో రాజకీయ శక్తిగా ఎదిగారు. తరువాత వరుసలో ఉన్న కాపు, పెద్ద బీసీ కులాలు రాజకీయ అవకాశం కోసం ఎదురుచూస్తున్నాయి. ఆర్థికంగా బలపడిన ఈ కులాలు రాజకీయంగా ఎదగాలని అనేక ప్రయత్నాలే చేశాయి. బీసీ కులాల్లోని అనైక్యత, ఆధిపత్యకులాల కుట్రలు వారి రాజకీయాల్ని మొగ్గలోనే తుంచేశాయి. ఇప్పుడు ఈ బీసీ కులాలు బీజేపీ జాతీయవాదాన్ని ఒక రాజకీయ అవకాశంగా చూస్తున్నాయి. అయితే ఈ ఆలోచన అనేక ప్రశ్నలను లేవదీస్తున్నది. తెలంగాణ సాయుధ పోరాటంలోను, తదనంతరం జరిగిన నక్సలైట్, ఇతర ప్రజా ఉద్యమాల్లో చిన్నా పెద్దా బీసీ కులాలకు ప్రధాన భూమిక పోషించిన చరిత్ర ఉంది. మరి ఈ చరిత్ర ఉన్న బీసీలు, వారిలోని కొందరు ధనికులు చెప్పే బీజేపీ జాతీయవాదాన్ని స్వాగతిస్తారా? కాపు, పెద్ద బీసీ కులాలతో మిగతా బీసీ కులాలు నడుస్తాయా? ఎందుకంటే బీజేపీ ఒక జాతీయ రాజకీయ పార్టీగా చలామణి అవుతున్నప్పటికీ, అది ఒక మతతత్వ భావజాలం మీద నిర్మితమై ఉంది. బీజేపీని ఒక రాజకీయ పార్టీగా కాకుండా ఒక భావజాల ఉద్యమంగా చూడాల్సి ఉంటుంది. బీజేపీ చెప్పే హిందుత్వ రాజకీయాల్ని బీసీలే కాదు తెలంగాణలో ఏ వర్గమూ హర్షించదు. తెలంగాణలో ఒక ప్రత్యేక సామాజిక, రాజకీయ నేపథ్యం ఉంది. గత కొద్ది సంవత్సరాలుగా హిందూ ముస్లిం మతోన్మాదశక్తులు రెండు వర్గాల మధ్య కొంత విఘాతం కల్పించిన మాట నిజమే కాని, చారిత్రకంగా వారు మమేకమై జీవించిన సంస్కృతి ఇంకా బలంగానే ఉంది. హిందూ-ముస్లిం కొట్లాటను కొద్దిసేపు పక్కకు పెడితే... కాపు, పెద్ద బీసీ కులాలు ఒక అణగారిన వర్గంగా బీజేపీ చెప్పే హిందూత్వ రాజకీయాల్ని ఎలా చూడాలి? అణగారిన వర్గాలు ఈ రోజు అధోగతి పాలవడానికి ఈ హిందుత్వ భావజాలమే కారణం కాదా? దళిత, బహుజన, ఆదివాసీ వర్గాలను తరతరాలుగా అణచివేతకు, దోపిడీకి కారణమైన భావజాలాన్ని ఒక రాజకీయ అవకాశంగా చూడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించుకోవాలి. ఆధిపత్యకులాలు ఏదో ఒక వాదాన్ని పట్టుకుని అధికారంలోకి వచ్చాయి కదా, మనం చేస్తే తప్పు ఏమిటని అనుకోవచ్చు. ఒకటి మాత్రం నిజం. తెలుగుల ఐక్యత, తెలుగు జాతీయవాదం, తెలంగాణ వాదం వల్ల ప్రజలకు పెద్దగా నష్టం జరగలేదు. కొంత మేలే జరిగిందనుకోవాలి. ఈ వాదన మీద వచ్చిన రాజకీయ ఉద్యమాలు అణగారిన వర్గాల్లో కొత్త చైతన్యాన్ని నింపాయి. బీజేపీ హిందుత్వ భావజాలం ఈ చైతన్యాన్ని వెనక్కి నెట్టి మొత్తం సమాజాన్నే తిరోగమనంలో నడిపించే అవకాశం ఉంది. బీజేపీ భావజాలం నిజంగా అంత ప్రమాదకారా? ఇక్కడ ముఖ్యంగా మూడు విషయాలు చెప్పుకోవాలి. మొదటిది బీజేపీ సిద్ధాంతాలు. ఈ పార్టీ సిద్ధాంతాలు మనుధర్మశాస్త్రం, ఎంఎస్ గోల్వాల్కర్ రచించిన We or our Nationhood Defined', వి.డి. సావర్కర్ హిందూత్వ రచనల్లోని భావజాలం మీద నిర్మించబడ్డాయి. ఈ రచనల సారం క్లుప్తంగా చెబుతాను. మనుధర్మశాస్త్రాన్ని బ్రాహ్మణులు వారి కుటుంబశాస్త్రంగా భావిస్తారు. కాని ఆధిపత్యంలోకి వచ్చిన ప్రతి కులం దీన్ని తూ.చ తప్పకుండా పాటిస్తుంది. ఈ శాస్త్రం ఏ కులం ఎలా పుట్టింది, సమాజంలో వాటి స్థానం, అవి నిర్వహించాల్సిన ధర్మాలు, కులవ్యవస్థ శాశ్వతంగా ఉండడానికి పాటించాల్సిన నియమాలను సవివరంగా వివరిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ దేశంలో కులవ్యవస్థను చెక్కు చెదరకుండా కాపాడుతున్నది ఈ మనుధర్మ శాస్త్రమే. గోల్వాల్కర్ హిందూ ఒక జాతియని, ఈ దేశం హిందువులదని, ఈ దేశంలో ఉండాలంటే ప్రతి ఒక్కరూ హిందువై ఉండాలని బోధించాడు. సావర్కర్ హిందూత్వను ఒక మత రాజకీయ సిద్ధాంతంగా అభివర్ణించాడు. ఈ భావజాలం మీద నిర్మితమై ఉన్న బీజేపీని ఆహ్వానించడం అంటే కుల వ్యవస్థను ఇంకా బలోపేతం చేయడమే అవుతుంది. అంతేకాక ఈ దేశ విభిన్న సంస్కృతులను, భాషలను, మతాచారాలను ధ్వంసం చేసి, హిందూ ఫాసిస్టు సమాజ, దేశ నిర్మాణం చేయాలన్న భావనకు ఊతమిచ్చిన వాళ్లవుతారు. బీజేపీ మూల సిద్ధాంతాలన్నీ కల్పితమైన అబద్ధాల మీద నిర్మితమై ఉంటాయి. అయితే అవి చాలా కన్విన్సింగ్‌గా ఉంటాయి. ఈ దేశంలో హిందువులు మెజారిటీ కాబట్టి వారి ఆధిపత్యం మీద నడవాలనే అంశం చాలా సహజమైన సిద్ధాంతంగా చిత్రీకరిస్తారు. ఒక సాధారణ అభిప్రాయం ఏమంటే బీజేపీ హిందూత్వ కేవలం ముస్లిం, క్రిస్టియన్ మత మైనారిటీ వర్గాలకే వ్యతిరేకమని. ఇంది కొంత వరకు నిజం. ఎందుకంటే బీజేపీ ఈ రోజు ఈ స్థాయికి రావడానికి పార్టీ చేసిన ముస్లిం మత మైనార్టీల వ్యతిరేక భావనే కారణం. కాని లోతుగా ఆలోచిస్తే, ఈ పార్టీ దళిత, బహుజన, ఆదివాసీ వర్గాల అణచివేతే ప్రధాన ఎజెండాగా పనిచేస్తుంది. మండల్ కమిషన్ ఉద్యమకాలంలో ఈ పార్టీ నిర్వహించిన పాత్ర అందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఈ ఉద్యమంలో భాగంగా ఈ వర్గాలలో వచ్చిన చైతన్యాన్ని బాబ్రీ మసీదు సంఘటనతో ఒక్కసారిగా వెనక్కి నెట్టేసింది. బాబ్రీమసీదు సంఘటన జరగకుండా ఉంటే ఈ వర్గాల్లో వచ్చిన చైతన్యం ఈ దేశంలో బహుజన ప్రత్యామ్నాయ రాజకీయాలకు నాంది పలికేది. రెండవ అంశం హిందుత్వకు కాపిటలిజంను జోడించడం. ఇది డెడ్లీ కాంబినేషన్. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీజేపీ అభివృద్ధి, ఉద్యోగ కల్పన అనే నినాదాన్ని హిందూత్వకు జోడించి ప్రజలకు కొత్త భ్రమలను కల్పించింది. అధికారంలోకి రాగానే ప్రభుత్వ సంస్థలను కారుచౌకగా కొంతమంది పెట్టుబడిదారులకు అమ్మేసింది. గత తొమ్మిది సంవత్సరాల్లో అనేక సంస్థలు ప్రైవేటుపరమైనాయి. రాజ్యాంగ సంస్థలు ఆర్‌బిఐ, సిబిఐ, ఈడీ, ఆర్మీ, కోర్టులు అన్నీ నిర్వీర్యం అయ్యాయి. ఇవన్నీ కూడా దేశ, జాతి ప్రయోజనాల కోసమే చేస్తున్నామని నమ్మబలికారు. కాని చివరికి నష్టపోయిందంతా దళిత, బహుజన, ఆదివాసీ వర్గాలే. ఎందుకంటే ఈ వర్గాలకు న్యాయం జరగాలన్నా, వారి పిల్లలకు ఉద్యోగాలు రావాలన్నా ప్రభుత్వరంగ సంస్థలే ప్రధాన ఆధారం. వాటన్నింటికీ మించి ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ తీసుకురావడం ద్వారా రిజర్వేషన్ విధానాన్నే నీరుగార్చారు. ఇటు ప్రభుత్వరంగం కుంచించుకుపోయి, అటు ప్రైవేటు రంగంలో ఆదరణ లేక అణగారిన వర్గాలు దిక్కుతోచని పరిస్థితికి నెట్టివేయబడ్డాయి. మూడో విషయం ప్రత్యామ్నాయ రాజకీయాలు. 1990 నుంచి దేశంలో, తెలుగు రాష్ట్రాల్లో దళిత బహుజన ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ రాజకీయాలు ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, రాజ్యాధికారం నినాదంతో ముందుకు వస్తున్నాయి. ఈ తరహా రాజకీయాలు ముందుకు వచ్చినప్పుడల్లా, హిందుత్వ రాజకీయాలు వాటిని వెనక్కి నెట్టేస్తూ ఉన్నాయి. ఒక విధంగా దళిత, బహుజన రాజకీయాల్ని ఒక ప్రశ్నార్థకంగా మిగల్చడంలో బీజేపీ ముందు వరుసలో ఉంది. ఈ రోజు కాపు, పెద్ద బీసీ కులాలు తెలంగాణలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరమైతే ఉంది. ఏ రకమైన రాజకీయాల వైపు వాళ్లు నిలబడదలచారు? దళిత బహుజనవాదం ప్రాతిపదిక మీద రాజకీయాల్ని నిర్మించడమా? లేక హిందూ మతతత్వ పార్టీ ముసుగులో అధికారంలోకి రావడమా? ఏ రకమైన రాజకీయాలు అణగారిన వర్గాలకు అణచివేత, దోపిడీ నుంచి విముక్తి కలిగిస్తాయి? అసలు మతతత్వ రాజకీయాల్ని తెలంగాణ ప్రజలు హర్షిస్తారా? ముఖ్యంగా మొన్నటి కర్ణాటక ఎన్నికల నుంచి ఏమి నేర్చుకోవాలి? ఈ ప్రశ్నలను లోతుగా ఆలోచించకుండా రాజకీయాలు చేస్తే, ఆ రాజకీయాలు నిలబడవని గుర్తించాలి.

# కేసీఆర్‌తోనే తెలంగాణ స్థిరీకరణ

రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు సిద్ధమవుతున్నాయి. ఇటీవలే ఆయా పార్టీల రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు కూడా ముగిశాయి. ఇక అభ్యర్థుల ప్రకటనే ఆలస్యమన్నట్టుగా క్యాడర్‌లో మరింత ఉత్సాహం నింపే పనిలో ఆయా పార్టీలు నిమగ్నమయ్యాయి. అయితే ఈ ఎన్నికల్లో భాగంగా ప్రజలు ఆలోచించాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. రాబోయే కాలంలో రాష్ట్రంలో పాలన ఎవరు చేయాలనే అంశాన్ని నిర్ణయించుకోవడంలో ప్రజలు విజ్ఞత, తెలివి, పోరాట, ఉద్యమస్ఫూర్తి ప్రదర్శించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ ఎన్నికలు తెలంగాణ చరిత్రకు కీలక మలుపుగా మారనున్నాయి. తొమ్మిదేండ్ల కిందట ఏర్పడిన తెలంగాణ పరిపాలన, రాజకీయంగా అనేక అవరోధాలు అధిగమించి అభివృద్ధి, సంక్షేమం వైపు అభ్యుదయకరమైన రాష్ట్రానికి గట్టి పునాది వేశారు తెలంగాణ దార్శనికుడు ముఖ్యమంత్రి కేసీఆర్. ఇదే పంథా, ఇదే వేగంతో రాష్ట్రం ఆర్థిక, రాజకీయ, సామాజిక, సంక్షేమ, అభివృద్ధి, అస్తిత్వం స్థిరీకరణ జరగాల్సిన అవసరం చాలా ఉన్నది. ఈ స్థిరీకరణ కేసీఆర్ తప్ప మరెవ్వరూ చేయలేరు. ఆయకట్టు స్థిరీకరణకు వ్యూహాత్మక నీటి ప్రాజెక్టులు ఎంత ముఖ్యమో.. భౌగోళిక తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక, సంక్షేమ, అభివృద్ధి, అస్తిత్వం స్థిరీకరణకు కేసీఆర్ నాయకత్వం అంతే ముఖ్యం. తెలంగాణను స్థిరీకరణ చేసుకోవాల్సిన బాధ్యత ప్రజల పైనే ఉన్నది. ఆంధ్రాలో కృష్ణా, గోదావరి డెల్టాల ప్రాంతాల్లో ఆయకట్టు స్థిరీకరణ కోసం వ్యూహాత్మక ప్రాజెక్టులు, బ్యారేజీలు కట్టడంతో వందల ఏండ్లయినా అవి పంటలతో కళకళలాడుతూ ఉన్నాయి. అట్లాగే తెలంగాణలో కూడా స్థిరీకరణ జరగాలంటే పరిపాలన కేసీఆర్ చేతుల్లోనే ఉండాలి, ఉండితీరాలి. అస్తిత్వ స్థిరీకరణ లేకపోతే తెలంగాణ బూడిదలో పోసిన పన్నీరవుతుంది. ఈ స్థిరీకరణ కోసం ప్రజలు తెలివితో, ఉద్యమస్ఫూర్తితో ఓట్లువేయాల్సిన అవసరం ఉన్నది. ఈ తొమ్మిదేండ్లలో తెలంగాణ గతంలో ఎన్నడూ లేనటువంటి ఫలితాలు చూసింది. ఈ ఫలితాలు ఇలాగే కొనసాగాలంటే కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కేసీఆర్ విజయం కేసీఆర్ కోసం కాదు. అది తెలంగాణ స్థిరీకరణకు చాలా అవసరం. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు ప్రధాన పార్టీలుగా ఉన్నాయి. అయితే ఆ పార్టీలకు రాష్ట్రంలో నాయకత్వం వహిస్తున్న నాయకులకు తెలంగాణ పట్ల ప్రేమ, తెలంగాణ అభివృద్ధి పట్ల ఒక వ్యూహం ఉన్నట్టు కనిపించడం లేదు. ప్రధాన కారణం ఇప్పుడున్నటువంటి నాయకులు ఇద్దరూ కూడా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఉన్నది శూన్యం. రాజకీయ వ్యవహారశైలి, అధికార వ్యామోహం తప్ప, వారిలో తెలంగాణ అభివృద్ధి వ్యూహం కనిపించటం లేదు. అంతేకాదు, తెలంగాణ ఏర్పడిన కొత్తలో రాష్ట్రంలో రాజకీయ అస్థిరత క్రియేట్ చేయటానికి ఎమ్మెల్యే కొనుగోలు కోసం రూ.50 లక్షలు ఇస్తూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన వ్యక్తి ఒక పార్టీకి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. మరోవైపు నిరంతరం తెలంగాణ పుట్టుకనే ప్రశ్నించే విధంగా బీజేపీ కేంద్ర నాయకత్వం ఉన్నది. ఇక ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అదే ధోరణితో తెలంగాణ లో మత చిచ్చు పెట్టేవిధంగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధికి అదనపు నిధులు తీసుకువచ్చిన దాఖలాలు మాత్రం లేవు. లేకపోగా, 10వ తరగతి ప్రశ్నపత్రాల లీకేజీలో ఏ1గా ఉన్నారు. అంటే రెండు జాతీయపార్టీల రాష్ట్ర అధ్యక్షులు వేర్వేరు నేరపూరిత కేసుల్లో ఏ1గా ఉన్నారు. కేసీఆర్ 2001లో పార్టీ స్థాపించినప్పటి నుంచి ఉద్యమ నాయకుడిగా.. 2014 నుంచి పరిపాలనా అధిపతిగా ఉంటూ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. 2001 నుంచి 2014 వరకు తెలంగాణ వ్యతిరేకులు కేసీఆర్‌పై ఎలాంటి వ్యక్తిగత విమర్శలు చేశారో.. 2014 తర్వాత కూడా అవే విమర్శలు చేస్తున్నారు తప్ప, తెలంగాణ అభివృద్ధి నమూనాను కేసీఆర్ కంటే గొప్పగా ప్రజల ముందు పెట్టలేకపోతున్నారు. ఈ తొమ్మిదేండ్లలో తెలంగాణ పలు రంగాల్లో ఎలా అభివృద్ధి చెందిందనే అంశాలపై కేంద్రంలోని రాజ్యాంగబద్ధ సంస్థలు నిరంతరం నివేదికలు ఇస్తున్నాయి. దీన్ని మరింత మెరుగుపరచుకోవటం లేదా, మరింత స్థిరీకరించుకోవాలంటే తెలంగాణ సాధించి పెట్టినటువంటి వ్యక్తి కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ పాలన ఉండాలి. తెలంగాణ స్థిరీకరణ జరగకపోతే తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నది. ఒకవైపు ఉద్యమ, అభివృద్ధి నాయకుడు, మరోవైపు నేరపూరిత కేసుల్లో ఏ1 నిందితులు అందుకే ఆరు నెలల్లో జరిగే ఎన్నికల యుద్ధంలో తెలంగాణ అస్తిత్వ స్థిరీకరణ కేసీఆర్‌తోనే సాధ్యమని బలంగా చెప్పాలి. ఆయకట్టు స్థిరీకరణ కోసం నీళ్లు ఎంత అవసరమో రైతులకు తెలుసు. 22 ఏండ్లుగా తెలంగాణ ప్రజలు పలు సందర్భాల్లో రాజకీయంగా తెలివైన నిర్ణయమే ఓట్ల ద్వారా తీసుకుంటున్నారు. తెలంగాణ మీద ప్రేమ రాష్ట్రంలో కేసీఆర్‌కు తప్ప ఏ రాజకీయ పార్టీ అధ్యక్షులకు ఉన్నట్టు కనిపించటం లేదు.

## పేద కాపు విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్స్



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: (కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్,) ప్రకాశం జిల్లా లో 2014 లో రిజిస్టర్ కాబడి జిల్లాలో పేద కాపు విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్స్ ప్రతి సంవత్సరం యానివర్సరీ రోజున పంపిణీ చేస్తూ మరియు పేద కాపు విద్యార్థులను ఉన్నత చదువులకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తూ కాపు ఉపాధ్యాయులకు అవసరమైన సమస్యల పట్ల సంఘం సహాయ సహకారాలు అందిస్తూ జిల్లాలో ఐక్యత సేవ అనే నినాదంతో గత ఎనిమిది సంవత్సరాల నుండి సేవ చేస్తూ 2022 న AP KATWAగా రిజిస్టర్ కాబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాల మరియు అన్ని నియోజకవర్గాల కార్యవర్గమును ఏర్పాటు చేస్తూ వస్తున్న భాగంలో తేదీ:30-05-23 న బాపట్ల జిల్లా నూతన తాత్కాలిక కార్యవర్గమును రాష్ట్ర కార్యవర్గ పరిశీలనలో జిల్లా కాపు ఉపాధ్యాయులు నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొనటం జరిగింది.

బాపట్ల జిల్లా నూతన కార్యవర్గం:

1)గౌరవ అధ్యక్షులు:: చందు వెంకటేశ్వరరావు, చెరుకుపల్లి,

2గౌరవ సలహాదారు గద్దె ప్రసాద్,బాపట్ల

3)అధ్యక్షులు: రమాదేవి,బాపట్ల

4)జనరల్ సెక్రెటరీ: ప్రసాద్, పర్చూరు

5)ఆర్థిక కార్యదర్శి:: ఇంకొల్లు శ్రీనివాసరావు, నగరం ,రేపల్లె

6)ఉపాధ్యక్షులు::

A).K.S.C. హరి ప్రసాద్ గారు, పర్చూరు

కొలసాని.శివశంకర్ గారు ,నిజాంపట్నం ,రేపల్లె

తోట వెంకట నరసింహారావు గారు, అద్దంకి

6)సంయుక్త కార్యదర్సులు::

ఎ- సిద్ధం నాగమల్లేశ్వరరావు గారు, చినగంజా

బి) గురజాల శ్రీనివాసరావు గారు ,బాపట్ల

ఆంధ్రప్రదేశ్ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నకేశవుల రమేష్ అధ్యక్షత వహించినారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కొలా నారాయణ సంఘ అధ్యక్షులు ఫణీంద్ర , సంఘ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి హెచ్ సి మాధవరావు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గారు ,ఉమ్మడి గుంటూరు జిల్లా కన్వీనర్ టీవీ కేశవరావు బాపట్ల కాపు ఉపాధ్యాయ ఉద్యోగ సేవా సంస్థ తరపున పురం.సాంబశివరావు, హైస్కూల్ ఆంజనేయులు, విజయబాబు, %ఙా%.రాజేంద్ర, తడవర్తి శ్రీనివాసరావు మరియు చీరాల రేపల్లె పర్చూరు కారంచేడు మండలాల నుండి కాపు నాయకులు పాల్గొనినారు.

## వైసీపీ గెలుపుపై పీకే మరో సూపర్ ప్లాన్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో పార్టీ నేతలకు రిషి రాజ్ సింగ్ను పరిచయం చేయాలని భావిస్తున్నట్లు పార్టీ నేత ఒకరు తెలిపారు.

**వైసీపీ గెలుపుకు పీకే మరో సూపర్ ప్లాన్..**

ఇవాళ్టి ఈ భేటీలో ప్రశాంత్తో జగన్ ఈ నివేదికలను పంచుకున్నారని, 2024 ఎన్నికలకు కొత్త వాగ్దానాలు చేయాల్సిన అవసరం లేదని, తన నవరత్నాలతో ప్రజల్లోకి వెళ్లాలని ఎన్నికల వ్యూహకర్త పీకే సీఎంకు సూచించారని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. జగన్ తన పని తీరును బేరీజు వేసుకుని వచ్చే ఎన్నికల్లో తమ ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేయాలని పీకే సూచించినట్లుగా సమాచారం. వచ్చే ఎన్నికల్లో కనీసం 25 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలను బరిలోకి దించి కొత్త ముఖాలను తీసుకురావాలని సమావేశంలో నిర్ణయించారు. 2024 ఎన్నికల్లో పోటీ చేసే 175 మంది అభ్యర్థులపై సీఎం ప్రశాంత్ కిషోర్ సమీక్ష జరిపినట్లు సమాచారం.కొన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను భర్తీ చేయాలని నెల రోజుల క్రితం నిర్ణయం తీసుకోగా.. టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిని కిషోర్, అతని ఐపాక్ బృందం కోరిక మేరకు మార్చారు. ఈ ఏడాది ఏప్రిల్లో టెక్కలి అభ్యర్థిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ను జగన్ ప్రకటించినప్పటికీ.. గత వారం ఆయనను తప్పించి, టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు అయిన ఆయన భార్య వాణిని అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా నిలబెట్టారు.

**అనూహ్యంగా ఎవరూ ఊహించని రీతిలో..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయాక.. మ్నొదటి ఎన్నికల్లో విజయం సాధించి 2014 లో చంద్రబాబు నాయుడు పీఠమెక్కారు. రెండోసారి 2019 ఎన్నికల్లోనూ చంద్రబాబుకే పట్టం కడుతారని చాలామంది అభిప్రాయపడ్డారు. కానీ అంతా రివర్స్ అయ్యింది. అనూహ్యంగా ఎవరూ ఊహించని రీతిలో.. భారీ మెజారిటీతో జగన్.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. జగన్ చరిష్మాతోపాటు.. ఆయన కోసం పని చేసిన రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ దీని వెనుక ఉన్న సంగతి తెలిసిందే. వెనకాలే ఉంటూ.. ఎన్నికలకు ముందు నుంచే.. ఎలా ప్రణాళికతో వెళ్లాలనే అంశాలపై జగన్ ను గైడ్ చేశారు పీకే. మళ్లీ ఇప్పుడు ఆ సీన్ రిపీట్ చేయాలని సీఎం జగన్ అనుకుంటున్నారు.అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్కు చెందిన ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఐ-ప్యాక్) సేవలను వరుసగా రెండోసారి ఉపయోగించుకునేందుకు నియమించుకున్నట్టుగా సమాచారం. మళ్లీ పీకే బృందంతో ఒప్పందం కుదిరినట్టుగా తెలుస్తోంది.

**పక్కా ప్లాన్తో గెలుపు ప్రణాళిక..**

2019 ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి ఐ ప్యాక్ పక్కా ప్లాన్ తో వర్క్ చేసింది. 175 స్థానాలున్న రాష్ట్ర అసెంబ్లీలో 151 సీట్లు, 25 లోక్సభ స్థానాలకు గానూ 22 సీట్లు గెలుచుకునేలా చేయడంలో పీకే మైండ్ గేమ్ కూడా ఉంది. మళ్లీ ఐ-ప్యాక్ పార్టీ కోసం పని చేయనుంది. 2024 ఎన్నికల్లో జగన్ ను గెలిపించేందుకు ప్రణాళికలు వేస్తోంది.

# చారిత్రక విజయానికి నాలుగేళ్లు..

### నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి









పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 30 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోనే గుంటూరు రోడ్డులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పార్టీ కార్యకర్తలు, అభిమానులతో కేక్ కటింగ్ కార్యక్రమం అనంతరం స్థానిక లింగంగుంట గ్రామంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వరకు నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీలో పాల్గొని నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ గ్రూప్స్ అధినేత మెట్టపల్లి రమేష్ లక్ష రూపాయలు ఖరీదు గల రాక్స్ ని డా.గోపిరెడ్డి చేతుల మీదగా గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ కి అందజేశారు .అనంతరం హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేసి అనంతరం రక్తదాన శిబిరాన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ రక్తదానం కార్యక్రమంలో ఎన్ఈసి కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఈ రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.చారిత్రక విజయానికి నాలుగేళ్లు అయిన శుభ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ చంద్రబాబు కపట నాటకాలు ఆడుతున్నాడు సొంత మామను వెన్నుపోటు పొడిచి, మనోవేదనకు గురి చేసిన చంద్రబాబు, ఎన్టీఆర్ కు శత జయంతి వేడుకలు జరుపుతున్నాడు. ఎన్నికల్లో తప్ప, ఎన్నడూ పట్టించుకున్న పాపాన పోలేదు, జగన్మోహన్ రెడ్డి ఒక్క జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టారు శతజయంతి ఉత్సవాలతో ఎన్టీఆర్ ఆత్మకు కూడా చంద్రబాబు వెన్నుపోటు పొడుస్తున్నాడు. మహానాడులో ఫెస్ 1 మేనిఫెస్టో విడుదల చేసిన చంద్రబాబు, ఎన్ని ఫేస్ లు విడుదల చేస్తాడో, ఇంకెన్ని వస్తాయో తెలియని పరిస్థితి 2014 ఎన్నికల్లో తన మేనిఫెస్టోలో 650 వాగ్దానాలు చేస్తే, అధికారంలోకి వచ్చి కనీసం 10 శాతమైనా అమలు చేశాడా..!చంద్రబాబు తానిచ్చిన హామీలలో ఎంత మేర అమలు చేశాడో ప్రజలకు చెప్పగలడా..! చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు శంఖుస్థాపనలు తప్ప, పనులు పూర్తి చేసిన దాఖలాలు ఉన్నాయా అని ఘాటుగా విమర్శించారు. చంద్రబాబు ఇచ్చే మేనిఫెస్టోకు విలువ ఉందా..! సుదీర్ఘ అనుభవం, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు చెప్పుకోదగ్గ పథకం ఒక్కటైనా అమలు చేశాడా, 2014 మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోగలిగాడా..? మేనిఫెస్టోను 10 నిమిషాల్లో ఇంటర్నెట్ నుంచి మాయం చేసిన ఘనత చంద్రబాబుది..రైతులకు బేషరత్తు రుణమాఫీ చేస్తానంటూ వాగ్దానం ఇచ్చి, చేయకుండా మోసం చేశాడు.రాజధాని పేరిట రైతుల భూములను కాజేశాడు. చంద్రబాబు హయాంలో దళారులు, జన్మభూమి కమిటీలు ప్రభుత్వ పథకాలలో విపరీతంగా దోచుకున్నారు. చంద్రబాబు మహానాడులో అమలు చేస్తానంటున్న తల్లికి వందనం పథకం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అమ్మ ఒడి పథకమే కదా..నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం అంటూ కల్లబుల్లి కబుర్లు చెబుతున్నాడు. 2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చాడు, ఎంతమందికి నిరుద్యోగభృతి ఇచ్చాడు? చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీనైనా సంపూర్ణంగా అమలు చేశాడా, చంద్రబాబు ఇస్తున్న మేనిఫెస్టో పట్ల ప్రజలు ఆలోచన చేయడం లేదు.జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం, అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తూ, ప్రజారంజక పాలనను అందిస్తున్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రం, దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. 4సంవత్సరాల కాలంలో ఎన్నో అవాంతరాలను, ఒడిదుడుకులను ఎదుర్కొన్నా, ప్రజలకు సంక్షేమ పాలన అందించడంలో రాజీ పడలేదు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో వైద్యానికి ప్రాధాన్యత ఇచ్చి, ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్త పరుస్తూ, అండగా నిలుస్తున్నారు, నా వల్ల మీకు మేలు జరిగితేనే నన్ను ఆశీర్వదించండి అని ధైర్యంగా చెప్పగల్గిన వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.నాలుగేళ్లలో నవ్యాంధ్రలో నవశకానికి నాంది పలుకుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30న సీఎంగా ప్రమాణస్వీకారం తాను ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ, 98.5 % హామీలు అమలు చేశారు. %ఐదీ% పద్ధతి ద్వారా 2.11లక్ష కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం అర్థత ప్రమాణికంగా. వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాములు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి. గ్రామ మరియు వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల యొక్క గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 26 జిల్లాలను ఏర్పాటును చేసి (పరిపాలన వికేంద్రీకరణ) సంస్కరణల ద్వారా విప్లవాత్మకమైనటువంటి మార్పులతో సుపరిపాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిన ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కిలి పల్నాడు జిల్లా ప్రజల తరఫున, రాష్ట్ర రైతుల పక్షాన హృదయపూర్వక అభినందనలతో. జగనన్న పాలనకు పునాది వేసిన విజయం. భారత దేశ చరిత్రలో నిలిచిపోయే విజయం. ప్రజాస్వామ్యం సాధించిన విజయం. వైసిపి పార్టీ విజయ దుందుభి మోగించిన శుభ సమయం. వైసిపి పార్టీ చారిత్రక విజయానికి నాలుగేళ్లు పూర్తయిన శుభ సందర్భముగా వైసిపి పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు వైసీపీ అభిమానులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపిన గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా డిఆర్ఓ వినాయకం , డిప్యూటీ టీఎంహెచ్ఓ , పల్నాడు జిల్లా గవర్నమెంట్ హాస్పటల్ సూపర్డెంట్ రంగారావు , ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు, ఎంపీపీ లు, జడ్పిటిసి లు, మండలం లోని వివిధ గ్రామాల ఎంపిటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వార్డ్ ఇంచార్జిలు మరియు మండల కన్వీనర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు, కార్యకర్తలు, మహిళ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యం

**తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**

**తెలుగుదేశం మేనిఫెస్టోతో స్వర్ణాంధ్రప్రదేశ్ ఏర్పాటు తథ్యం**



పర్చూరు, మే 30, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, మహానాడులో ప్రకటించిన తొలి మేనిఫెస్టోతో, తెలుగు ప్రజల కల స్వర్ణాంధ్రప్రదేశ్ సాకారం సాధ్యమవుతుందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా, తొలి విడత టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో నేపథ్యంలో, ఎమ్మెల్యే ఏలూరి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తార క రాముని ఆశీస్సులతో, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే లక్ష్యంతో, చంద్రబాబు అద్భుత కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. మహిళా శక్తి పేరుతో, 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500, తల్లికి వందనం పేరుతో, చదువుకునే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ.15వేలు, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు వంటి పథకాలన్నీ, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తాయన్నారు.అధినేత చంద్రబాబు ప్రకటించిన మేని ఫెస్టో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ఒక సూచికన్నారు. నాలుగేళ్లుగా వెనుకబడిన రాష్ట్రాన్ని, తిరిగి అన్ని రంగాలలో, అభివృద్ధి చేసే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. రాజమండ్రిలో ప్రకటించిన టీడీపీ మేనిఫెస్టో పట్ల, మహిళలు, రైతులు, యువకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని దీనికి తార్కాణమే, రాజమండ్రి మహానాడుకు వచ్చిన లక్షలాది మంది ప్రజలే నిదర్శనం అన్నారు.వైసిపి ప్రభుత్వ హయాంలో కుప్ప కూలిన రంగాలన్నింటిని, మళ్లీ పునర్నిర్మాణం చేయాలని, చంద్రబాబు అద్భుతమైన మేనిఫెస్టోకు రూప కల్పన చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబుకు జేజే లు పలుకుతున్నారని, ఇదే రాష్ట్ర ప్రగతికి మలుపన్నారు.

## కేశినేని ఔదార్యం నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి మే 30 : 7గురు నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి కొరకు కుట్టు మిషన్ల పంపిణీ, ఇద్దరు కిడ్నీ బాధితులకు 5000 రూపాయలు చొప్పున మందులు నిమిత్తం ఆర్థిక సహాయం. తెలుగుదేశం పార్టీ నాయకులు కేసినేని శివనాద్ (చిన్ని)ఈరోజు విజయవాడ తూర్పు నియోజకవర్గం, నాలుగో డివిజన్, ఏపీఐఐసీ కాలనీలో డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు అధ్యక్షతన, ఏడుగురు నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి కొరకు కుట్టు మిషన్లు పంపిణీ మరియు ఇద్దరు కిడ్నీ బాధితులకు మందులు నిమిత్తం ఐదు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం కేశినేని శివనాద్ (చిన్ని) గారి సహకారంతో ఆయన చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కేశినేని శివనాద్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకుల సహకారంతో సేవా కార్యక్రమాలు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, అన్న నందమూరి తారక రామారావు గారి శతజయంతి ఉత్సవాలు పార్లమెంటు పరిధిలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ్ అధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, నాయకులు అబ్దుల్ రషీద్, మహమ్మద్ ఖలీక్,సొంగా సంజయ్ వర్మ, కోడూరు ఆంజనేయ వాసు, జాస్తి సురేష్, ప్రేమ్చంద్, కర్రీ ఉమామహేశ్వరి, వరలక్ష్మి, దుర్గ, జ్యోతి, భాగ్యం, ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుది నకిలీ మేనిఫెస్టో, దొంగ వాగ్దానాలు..:

### రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు

**నాలుగేళ్ల సుపరిపాలనపై ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా సంబరాలు**




విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సువర్ణ పాలనను చూసి తట్టుకోలేక ప్రతిపక్షనేత చంద్రబాబు కాపీ కొట్టిన హామీలతో ఒక నకిలీ మేనిఫెస్టోను ప్రవేశపెట్టారని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు విమర్శచారు.వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దిగ్విజయంగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో మల్లాది విష్ణు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. నాలుగేళ్ల సుపరిపాలనను పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఈ సందర్భంగా మల్లాది విష్ణు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనతో ఒక నవయుగం మొదలైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు జిల్లాల పునర్విభజన చేసి రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని మల్లాది విష్ణు అన్నారు. కనుకనే జగనన్నే మా భవిష్యత్తు అని రాష్ట్ర ప్రజలందరూ ముక్తకంఠంతో చెబుతున్నారని అది చూసి ఓర్వలేక ప్రతిపక్షాలన్నీ ఆయనపై ముప్పేట దాడి చేస్తున్నాయని ధ్వజమెత్తారు.కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు అలంపూర్ విజయలక్ష్మి, ఇసరపు దేవి, ఉమ్మడి రమాదేవి, మోదుగుల తిరుపతమ్మ, కొంగితల లక్ష్మిపతి, వైసీపీ నగర మహిళా అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, నాయకులు అలంపూర్ విజయ్, ఇసరపు రాజా రమేష్, ఉమ్మడి వెంకట్రావు, ఒగ్గు గవాస్కర్, మేడేపల్లి ఝాన్సీ, బందెల కిరణ్ రాజ్, బెజ్జం రవి, కొండలరావు, రామిరెడ్డి, నాగుల్ మీరా, బండి వేణు, తోపుల వరలక్ష్మి, త్రివేణి రెడ్డి, యక్కల మారుతీ, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## 3వసారి మహిళకి రక్తదానం చేసిన జాజుల సురేంద్ర



జగ్గయ్యపేట మే 30 ప్రజా పాలన ప్రతినిధి: గింజుపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట బ్లడ్ డోనార్స్ సహకారంతో నిర్విరామంగా 641 రోజులుగా కొనసాగుతున్నది మంగళవారం జగ్గయ్యపేట మహిళ కి గర్భ సంచి ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం కాగా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సురేంద్ర సొంత ఖర్చులతో విజయవాడ వెళ్లి రక్తదానం చేసి గొప్ప సహృదయాన్ని,మానవత్వాన్ని చాటుకున్నాడు. రక్త దానం చేసిన సురేంద్రని వైద్యులు,బ్లడ్ డోనార్స్ స భ్యులు,రక్తం పొందిన మహిళ,ఆమె కుటుంబ సభ్యు లు ధన్యవాదాలు తెలియజేసారు. ఇదే మహిళకి సో మవారం వజినేపల్లి మణికంఠ రక్తం ఇచ్చారు. దాతల కోసం అల్లి రవి,బాణాల రవి కిరణ్,మండవ లింగస్వా మి,యలదండి శ్రీనివాసరావు,గోళ్ళ శ్రీను తదితరులు ప్రయత్నం చేశారు.

## యువతకు భరోసా... మహిళలకు కొండంత అండ... తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మే 30 ( ప్రజాపాలన ప్రతినిధి ): మన భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి అన్నారు. తెలుగుదేశం పార్టీతో భవిష్యత్తుకు గ్యారెంటీ చదలవాడ అరవింద్ బాబు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మానుకొండ. జాహ్నవి పల్నాడు జిల్లా నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో గుంటూరు రోడ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మన భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో నిన్న జరిగిన మహానాడు భాగంలో ప్రకటించారని అన్నారు.. యువతకు నిరుద్యోగ భృతి 3000. యువతకు 20 లక్షల ప్రైవేటు ఉద్యోగాలు, మహిళకు ఒక సంవత్సరంలో మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం. ఆడపడుచుకు 18 నుండి 59 వయసుగలవారికి సంవత్సరానికి 15000 , తల్లి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15000 జిల్లా పరిధిలోని మహిళలకు 100% ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఇవన్నీ ప్రకటించిన గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు కి ధన్యవాదాలు తెలుపుతూ వారికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చదలవాడ అరవింద్ బాబు మరియు పార్టీ నాయకులు మహిళలు కార్యకర్తలు మహిళా మణులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ప్రమాదకరంగా మారిన టెలిఫోన్ వైరు



ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం : పల్నాడు జిల్లా,రాజుపాలెం మండలం దేవరంపాడు గ్రామానికి వెళ్లే రహదారిలో గతవారం ఈదురు గాలుల వల్ల టెలిఫోన్ వైరు రోడ్డుకు అడ్డంగా కిందపడిఉన్నది. దీని వల్ల దేవరంపాడు,గుండ్లపల్లి గ్రామాలకు వెళ్లే వారికి చాలా ఇబ్బందికరంగా మారింది,రాత్రి పూట వైరు కానరాక బైకుల మీద పోయేవాళ్ళు ప్రమాదం బారిన పడుతున్నారు. దేవరంపాడు గ్రామంలో మే 31న శివాలయం ప్రతిష్టా కార్యక్రమం ఉన్నందున బంధువుల రాకడతో రహదారిలో ఎక్కువ మంది ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది.ఒక ఆటో వైరుకు తగిలిపడిపొయినదని,అందులో ప్రయాణికులు స్వల్పంగా గాయాలయ్యాయని గ్రామస్థులు మీడియా ప్రతినిధికి వివరించారు. కావున రోడ్డుకు అడ్డంగా, ప్రమాదకరంగా మారీన టెలిఫోన్ వైరును తొలగించాలని, గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో టెలిఫోన్ శాఖ వైరు పడిపోయి ఉన్న వారం రోజులు అయినా ఇంతవరకు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు టెలిఫోన్ శాఖ పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతూ ఉన్నారు.

## డాక్టరేట్ అందుకున్న షేక్ మాదల నాగూర్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మే 30 (ప్రజాపాలన ప్రతినిధి).తను చేసిన సేవలకు తగిన గుర్తింపు నిసర్గా టాటా హెల్ మణి చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ చైర్మన్ కాకుమాను జ్యోతి ఆధ్వర్యంలో ప్రముఖుల చేతుల మీదుగా పల్నాడు జిల్లాకు చెందిన వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన షేక్ మాదల నాగూర్ కి గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ ఐఎన్సి మరియు మనం ఫౌండేషన్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ఆర్గనైజేషన్ వారు సంయుక్తంగా గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసారు. సామాజిక సేవలు, మానవ హక్కుల కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అందిస్తున్నట్టు ఫౌండర్ చైర్మన్ హెచ్ . ఆర్ . ఈ. ఆర్చ్ బిషప్. అంబ్. ప్రొఫెసర్ డా. అదే హెరాల్డ్ వ్యవస్థాపకుడు,ఛాన్సలర్ గుడ్ సమారిటన్ థియోలాజికల్ సెమినరీ లిమిటెడ్ ఐఎన్సి తెలిపారు.మనం ఫౌండేషన్ ఫౌండర్ %ఆ% చైర్మన్, అడ్వకేట్ డాక్టర్ కె.చక్రవర్తి, టాటా హెల్ మణి చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ చైర్మన్ కాకుమాను జ్యోతి, సినీ నిర్మాత, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ డాక్టర్ ఎం.అర్.చౌదరి తదితర ప్రముఖుల చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేశారు. అలాగే నెల్సన్ మండేలా అవార్డు, డాక్టర్ అంబేద్కర్ సేవా పురస్కారం, మరియు ఏపీజే అబ్దుల్ కలాం మొదలగు అవార్డులను నాగూర్ కి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నాగూర్ మాట్లాడుతూ "నేటియువత" గ్రూపు ద్వారా మిత్రుల సహాయ సహకారాలతో వారి కృషితో ఈ అవార్డు రావడం జరిగిందని నాకు ప్రోత్సహిస్తున్న మిత్రులకు వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని ఈ అవార్డు వారి ప్రేమ అభిమానులతో వచ్చిన అవార్డు అని ఎల్లప్పుడు ఇలాంటి మిత్రుల సహాయ సహకారాలు నాకు ఎప్పుడు ఉండాలని మేము చేసే ప్రతి ఒక కార్యక్రమంలో వారి ప్రోత్సాహం ఎంతో ఉంటుందని అలాంటి మిత్రులు నాకు ఉండటం కూడా ఒక అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు . చేసిన సేవా కార్యక్రమాలకు సహాయ,సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను,అంతేకాక నాకు ఈ రోజు ఈ డాక్టరేట్ రావడానికి గ్రూపులోని మిత్రులే కారణమని,వారందరూ నాకు అందించిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు.నాగూర్ కు డాక్టరేట్ రావడం పట్ల మండలంలోని అన్ని గ్రామాలలోని మిత్రులు,గ్రామ పెద్దలు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు.

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



భీమవరం, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశంచౌక్ సెంటర్లో మంగళవారం తెదేపా నాయకులు తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెదేపా అధినేత చంద్రబాబు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినందుకు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహిస్తున్నామని అన్నారుచంద్రబాబు పథకాలతో అధికార పార్టీలో గుబులు పుట్టిందని పథకాల ప్రచారాన్ని తప్పుదోవ పట్టించేందుకు పవన్ కళ్యాణ్, ఏ.బి.ఎన్ రాధాకృష్ణ, రామోజీరావు, లోకేష్ చంద్రబాబులపై అసత్య ప్రచారాలతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ మహానాడు వేదికగా చంద్రబాబు మహిళలకు దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆడబిడ్డ నిధి కింద నెలకి 15 వందల రూపాయలు, చదువుకునే పిల్లలకు సంవత్సరానికి 15 వేల రూపాయలు తల్లికి వందనం పథకం పేరుతో ఇవ్వనున్నారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన కులాల రక్షణకు ప్రత్యేక చట్టాన్ని ఇవ్వడం హర్షనియమని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు యువగళం పేరుతో నిరుద్యోగ భృతి నెలకు 3 వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మేనిఫెస్టోలో పొందుపరిచినందుకు యువత తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు మేరగాని నారాయణమ్మ, మామిడిశెట్టి ప్రసాద్, ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, యరకరాజు గోపాలకృష్ణరాజు, కడలి వాసు, రేవు వెంకన్న, బొడ్డు మోహన్, మాదాసు కనకదుర్గ, సయ్యద్ నసీమా బేగం, ఎండి షబీనా, బి. పద్మ, గునుపూడి తిరుపాల్, ఎద్దు ఏసుపాదం, గంటా త్రిమూర్తులు, మద్దుల రాము, కోళ్ల నాగబాబు, మైలాభత్తుల ఐజాక్ బాబు, చెల్లబోయిన సుబ్బారావు, పంతం వెంకటసతీష్, కటికల పల్లారావు, చల్లబోయిన గోవింద్, నేదునూరి గంగాధర్, షేక్ రబ్బానీ, ఎండి ఫిరోజ్, ఎండి అస్లాంభాష, కొండవీటి శ్రీనివాస్, కోండ్రు శ్రీనివాస్, పడమట సోమేశ్వరరావు, పాల రామకృష్ణ, బొత్స వెంకటరమణ, చింతపల్లి బాలాజీ, దైవాల రమేష్, నల్లం గంగాధర్, ఉప్పలపాటి లక్ష్మి, అల్లూరి సుబ్రహ్మణ్యరాజు, ఎలమంచిలి శ్రీనివాస్, విన్నకోట వినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల పక్షపాతి జగన్

భీమవరం, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి) : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనకు నాలుగేళ్ళు




నిండిన సందర్భంగా మంగళవారం స్థానిక శాససభ్యుని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు మాట్లాడుతూ ప్రజాపాలన నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు. నాలుగు సంవత్సరాల పాలనలో ప్రజల సంక్షేమంకోసం 32 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందని పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా జగన్ నిలిచారని అన్నారు. కరోనా సమయంలో కూడా ఏ పథకాన్ని ఆపకుండా ప్రభుత్వాన్ని ముందు తీసుకెళ్లిన ముఖ్యమంత్రి జగన్ మాత్రమేనని వారు తెలిపారు. సచివాలయాలు, వాలంటరీ వ్యవస్థ ద్వారా పాలన ముందుకు తీసుకెళ్లారని 75 సంవత్సరాల చరిత్రలో భారతదేశంలో ఏ రాష్ట్రం అమలు చేయలేని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ అందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, సీనియర్ నాయకులు తోట బోగయ్య, వేండ్ర వెంకటస్వామి, కామన నాగేశ్వరరావు, ఏఎస్ రాజు, గూడూరి ఉమాబాల, కొట్టి కుటుంబరావు, కోడే యుగంధర్, గంటా సుందర్ కుమార్, పాలపర్తి జోనా, జంగం మాణిక్యాలరావు, గుంటి ప్రభు, గూడూరి ఓంకార్, చవ్వాకుల సత్యనారాయణ, అఫ్జల్ భాష, షేక్ ఖాన్, కోమటి రాంబాబు, ఏవిఆర్ సభాపతి, మానేపల్లి నాగన్న బాబు, శ్రీనివాస్ చౌదరి, ముత్యాల బుజ్జి, సిరియాల బాల జ్యోతి మూర్తి, తిరుమాని ధనుంజయ, బోకూరి విజయరాజు, షేక్ అన్సారి, బొక్కా గోపి, చినిమిల్లి వెంకటరాయుడు, జల్లా కొండయ్య, చేకూరి కృష్ణంరాజు, సాగి విజయ కృష్ణంరాజు, ఉద్దరాజు రామకృష్ణంరాజు, మింది అప్పలమూర్తి, మతల కాశీ విశ్వేశ్వరరావు, మోటుపల్లి విశ్వేశ్వరరావు, కట్రెడ్డి వెంకటేశ్వరరావు, గంధం సీతారాం, పెచ్చెట్టి ప్రసాద్, సానబోయిన సత్యనారాయణ, మోకా ఏడుకొండలు, నందమూరి ఆంజనేయులు, బొత్స ధర్మా, కోళ్ల బాలకృష్ణ, రేలంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు వైసిపి కార్యాలయంలో నాలుగు వసంతాల వేడుక



పొన్నూరు మే30( ప్రజా ఫలానా ప్రతినిధి) :వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వేడుకలు జరుపుతున్న నేపథ్యంలో పొన్నూరు వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు నాలుగు వసంతాలు వేడుక ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నాలుగేళ్ల వైసిపి పాలనలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు .మరోసారి వైసీపీ జెండా ఆంధ్ర రాష్ట్రంలో ఎగరబోతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కిలారి రోశయ్య సారథ్యంలో పొన్నూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనిస్తుందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు .అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.

## బీచ్ పర్యాటక ప్రాంతాల పరిశీలన



మొగల్తూరు, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి) :మంగళవారం మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్, కెపి పాలెం సౌత్ లో సుమారు 66 ఎకరాల పర్యాటక స్థలాన్ని జిల్లా జాయింటు కలెక్టరు ఎన్ రాంసుందర్ రెడ్డి పరిశీలించారు. పశ్చిమ గోదావరి జిల్లా తీరప్రాంతమైన నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరు మండలం పేరుపాలెం, కె పి పాలెంలలో మూడు ప్రాజెక్టులు బ్లూ ఫ్లాగ్ బీచ్ ప్రాజెక్టు, గోల్డ్ కోస్ట్ బీచ్ రిసార్ట్, బీచ్ రిసార్టుల ఏర్పాటుకోసం భూములకు సంబధించిన మ్యాపులు, రూటు మ్యాపులను ఆయన పరిశీలించారు. వీటిపై అధికారుల నుండి పూర్తి వివరాలను అడిగి తెలుసుకొన్న జిల్లా జాయింటు కలెక్టరు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు వెంట తహశీల్దారు జి. అనితాకుమారి, మండల సర్వేయర్ ఏ.ధనరాజు, రెవిన్యూ, సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.. చింతలపూడి బ్రదర్స్



విడుగురాళ్ళ ..మే30 .ప్రజాపాలన... ప్రతినిధి...పట్టణంలో జనసైనికులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని చింతలపూడి ఛారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ అధ్యక్షులు చింతలపూడి బ్రదర్స్ (చింతలపూడి శ్రీనివాసరావు, డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి) లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో ఒక ప్రముఖ పార్టీని కించపరిచేలా కొందరు వ్యక్తులు బ్యానర్లు వేయడాన్ని గమనించి దానికి కండనగా సామరస్యంగా జనసేన కార్యకర్తలు నిరసన తెలుపుతుంటే వారిపై పోలీసులు దౌర్జన్యం చేయడం తగదన్నారు. ముఖ్యంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ పై పోలీసుల దాడి దుర్మార్గమన్నారు. వివాదాలకు తెర తీసే ఇలాంటి బ్యానర్లను ఎవరూ ప్రోత్సాహించ వద్దని వెల్లడించారు. ఇప్పటికైనా పోలీసులు, మునిసిపల్ అధికారులు ఎదుటి వారిని కించ పరిచేలా ప్రదర్శింపజేసే బ్యానర్లు, తదితర వంటి వాటిని ప్రోత్సాహించ వద్దని డాక్టర్ అశోక్ సూచించారు. ఈ సమావేశంలో చింతలపూడి సైన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎం టీ ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ శ్రీరామ్ గారి జన్మదిన వేడుకలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట మే 30: స్థానిక సర్వీస్ రోడ్ లోనిహెచ్.పీ పెట్రోల్ బంక్ పక్కన కొత్త కొండబాబు గారి కాంప్లెక్స్ నందు ఏ ఎం టి ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ శ్రీరామ్ జన్మదిన వేడుకలు సముద్రా ఫ్లెక్స్ అధినేత గణేష్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సముద్ర శుభలేఖలు ప్రింటింగ్ ప్రెస్ ఆవరణలో కేక్ కట్ చేసి శ్రీరామ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రాంతంలో ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న అనేక మంది రోగులకు తక్కువ ఖర్చుకే ఫిజియోథెరపీ వైద్యం అందిస్తున్న డాక్టర్ శ్రీరామ్ గారి జన్మదిన వేడుకలు మా ఆధ్వర్యంలో నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, సాయి, రవి రమణ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా మినీ మేనిఫెస్టో అమోఘం



నరసాపురం, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టో రాష్ట్రంలో పేదల తలరాతను, ప్రజల భవిష్యత్తును మార్చే విధంగా ఉందని నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మినీ మేనిఫెస్టో పై హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ నాయకులతో కలిసి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు మాట్లాడుతూ రాజమండ్రిలో నిర్వహించిన మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందజేయడం, ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు అందజేయడం, బీసీలకు రక్షణకు ప్రత్యేక చట్టం, పేదలను ధనికులుగా మార్చేందుకు పూర్ టు రిచ్ పథకం, 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ఒక్కొక్కరికి నెలకు 15 వందల రూపాయలు అందజేయడం, చదువుకునే పిల్లల తల్లులకు సంవత్సరానికి 15 వేల రూపాయలు అందజేయడం వంటి పథకాలను ప్రకటించడం అభినందనీయమని వారు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బడుగు బలహీనుల, మహిళల పార్టీ అని తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ సీనియర్ నాయకులు వాతాడి ఉమామహేశ్వరరావు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, శంకరపు వెంకటేశ్వర్లు, అందే రామకృష్ణ, బస్వాని, సంకు భాస్కరనాయుడు, గుత్తుల రాధాకృష్ణ, పొన్నాల నాగబాబు, మల్లాడి మూర్తి, తాడివాడ రమేష్ బాబు, తిరుమాని హేమంత్, కొప్పాడ నరేష్, జక్కం కాశి, కోరాడ పాపారావు, గల్లా బాబ్జి, షేక్ హుస్సేన్, కటకంశెట్టి పెద్దిరాజు, పార్ధసారథి, దొంగ పద్మారావు మహిళా నేతలు తిరుమాని శశిదేవి, గుడాల సునీత, బస్వాని నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణం



కారంపూడి...మే30...ప్రజాపాలన... ప్రతినిధి :మండలంలోని బ్రహ్మనాయుడు కాలనీలో వేలు చేసి ఉన్న గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానంలో మంగళవారం ఘనంగా స్వామివారి కళ్యాణం కన్నుల పండగ గా జరిగింది మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు సాయంత్రం మహిళల చే కోలాటం మరియు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో నాటకం నీ ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పోతురాజు స్వామి గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆవిర్భావ దినోత్సవం




నరసాపురం, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి) :సెంటర్ ఆఫ్ ఇండియా ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ముచ్చర్ల త్రిమూర్తులు, పొన్నాడ రాము మాట్లాడుతూ 1970లో కేరళ రాష్ట్రంలో సీఐటీయూ సంఘం ఏర్పడిందని సిఐటియు ఏర్పడిన నాటినుంచి దేశవ్యాప్తంగా కార్మిక కర్షక, ఉద్యోగ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. ట్రేడ్ యూనియన్ రంగంలో ముందుండి దేశవ్యాప్తంగా అనేక కార్మిక సంఘాలను ఐక్యం చేసి ప్రపంచీకరణ, కార్పొరేటీ కరణ, ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా సమ్మెలు నిర్వహించడంలో సిఐటియు ముఖ్యపాత్ర పోషించిందని అన్నారు. బిజెపి మతోన్మాధ విధానాలను, నూతన లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల కోసం ఉద్యమిస్తోందని సమానపనికి సమాన వేతనం, కార్మిక చట్టాల అమలుకై నిరంతరం శ్రమజీవుల పక్షాన నిలబడుతూ ముందుకు సాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కుక్కల నాగేశ్వరావు, మల్లుల చక్రవర్తి, పితాని రవి, ఆకన రాము, ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో 2024లో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గంపేటలోనే ఆవిర్భవించిందని, గత రెండు ఎన్నికల్లో వై యస్ ఆర్ అభ్యర్థులు గెలిచారని, జగ్గంపేటలో నాయకులకన్నా క్యాడరే నిజమైన లీడర్లని, మళ్లీ జగ్గంపేట లో 2024లో పార్టీని గెలిపించుకొని నియోజకవర్గ పార్టీ క్యాడర్ జగనన్నకు బహుమతి ఇస్తామని, నియోజకవర్గ సీనియర్ నేత, వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి, ఈ వేడుక లో భాగంగా రఘురామ్ స్వగృహం నుండి బైక్ ర్యాలీని కాకినాడ రోడ్డు మీదుగా వెళ్లి కోనేటి వీధి, రత్నంపేట,భావి చెరువు, సంఘం ఆఫీసువీధి, పల్లపు వీధి, జయగారి వీధి,జగ్గంపేట దేవీ సెంటర్, జగ్గంపేట మెయిన్ రోడ్డు, గోకవరం రోడ్డు చేరుకొని అక్కడ వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు, అక్కడ నుండి మరల మెయిన్ రోడ్ లో మహానేత వై యస్ ఆర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ సంబరాలు నిర్వహించారు. మహానేత విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని జగన్ గారికి, శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారికి,పార్టీ నేతలకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ ను అందరికీ పంచారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు, జై జై నినాదాలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ జగన్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. 98.4 % హామీలు అమలుపరచి సుపరిపాలన అందిస్తున్నారు అన్నారు. చంద్రబాబు జగన్ హామీలు కాపీ కొట్టి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు అన్నారు. 2014లో ఇచ్చిన 600 లకు పైగా హామీలు నెరవేర్చని చంద్రబాబును ఎవరు నమ్మేలా లేరన్నారు. చంద్రబాబు పేదల బాగును చూసి ఓర్వలేకపోతున్నారని, పెత్తం దారులకు కొమ్ము కాస్తూ పేదలకు అండగా ఉన్న జగన్ పైన యుద్ధం చేస్తున్నారని, ప్రజలు జగన్ పక్షన నిలబడి మరల జగన్ ను అధికారంలోకి తెచ్చుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పిట్టా సుగుణరావు, చీపురుపల్లి రాఘవ, చల్లా సత్తిబాబు, పోట్రు వీర్రాజు, వైస్ ఎంపీపీ నక్కా శ్రీను, ఎంపీటీసీలు మలిరెడ్డి సత్తిబాబు, గొల్లపల్లి శ్రీను, చెరుకూరి జయరాజు, ఆకుల శ్రీధర్, నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు .......... పెద్దఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సంఘటిత అసంఘటిత రంగంలో వస్తున్నటువంటి కార్మిక సమస్యలను పరిష్కరించాలి: సిఐటియు



శ్రీకాళహస్తి ప్రజాపాలన ప్రతినిదిసిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం యశోద నగర్ లో సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి సభను నిర్వహించారు. ఈ సంధ్బంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సీఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు జీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 1970 మే 30 వ తారీఖున సిఐటియు ఆవిర్భావం జరిగిందని. అప్పటినుంచి నేటి వరకు సంఘటిత రంగంలోనూ అసంఘటిత రంగంలోనూ వస్తున్నటువంటి అనేక సమస్యలను పరిష్కరించడం కోసం సిఐటియు తిరుపతి జిల్లాలోనూ అలాగే దేశవ్యాప్తంగా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది కార్మికుల పక్షపాతిగా ఉంటూ ఎన్నో సమస్యలను పరిష్కరించడంలో ముందంజలో ఉంటున్న సిఐటియు నేడు 54వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటునదని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడం కోసం కార్మికులందరూ కూడా పోరాటంలో పోరాటాల్లోకి రావాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు కేంద్రం తీసుకోచ్చినటువంటి లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మికులందరికీ ఈఎస్ఐ పిఎఫ్ ను మెరుగు పరచాలని అందరికీ వర్తింప చేయాలని కనీస వేతనం రోజుకు 600 రూపాయలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిఐటీయు కోశాధికారి కే యన్ యన్ ప్రసాద్ రావు,జిల్లా నేత సుబ్రమణ్యం ,నగర అధ్యక్షులు పి మునిరాజా,పి బుజ్జీ, బాధుల్లా,వి యస్ మన్యం, పద్మా,ఉమా,గీత,తదితరులు పాల్గొన్నారు.

## అద్దె ఇళ్ల కష్టాలకు శాశ్వతంగా తెరపడుతోంది: సామి నేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు



పెనుగంచిప్రోలు 30 ప్రజా పాలన ప్రతినిధి మండల కేంద్రంలోని జగనన్న లేఔట్ నందు బత్తుల వెంకట న రసింహారావు,పార్వతి గృహప్రవేశ కార్యక్రమానికి ని యోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయువజన నాయ కులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు హాజరై ఆ యన చేతుల మీదుగా గృహప్రవేశం చేశారు. ఈ సం దర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ నవరత్నాలు 'పేదలందరికీ ఇళ్లు' పథకం ద్వారా సీఎం వైఎస్ జగ న్మోహన్ రెడ్డి శరవేగంగా సాకారం చేస్తుం డటంతో హర్షం వ్యక్తమవుతోందన్నారు. దీనితో అద్దెయుల క ష్టాలకు తెరపడుతుందని ఆయన అన్నారు జగన్ మోహన్‌రెడ్డి ఇల్లు లేని పేదలకు సొంతింటి కలలను సహకా రం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల అమరా వతి నం దు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కానీ విని ఎరుగని రీ తిలో 50,793 మంది అక్కాచెల్లెళ్లకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి,జడ్పి టిసి వూట్ల నాగమణి,కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రా మారావు,చేనీ కుమారి,మండల పార్టీ అధ్యక్షులు వూ ట్లనాగేశ్వరరావు,సీనియర్ నాయకులు వేల్పుల రవి కుమార్,మండల సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ, శ్రీనివాసరావు కోల్ల రఘురామయ్య తదితరులు పా ల్గొన్నారు.

## సి.ఐ.టి.యు జెండా ఆవిష్కరణ చేసిన మంచాల.పిచ్చియ్య



నందిగామువేే 30 ప్రజాపాలన ప్రతినిది సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యునియన్ సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునిసిపల్ ఆఫీస్ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సీని యర్ నాయకులు మంచాలు పిచ్చియ్య చేతుల మీ దుగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కా ర్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కే గోపాల్ మాట్లాడుతూమున్సిపల్ కాం ట్రా క్ట్ అవుట్సోర్సింగ్ పర్మినెంట్ చేయాలని మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయాలి పాత పెన్షన్ ఇ వ్వాలని ఈ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యా ప్తంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే 31 నుండి జూన్ 9 వరకు జరిగే రాష్ట్ర ప్రచార జా తాలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా తెలి పారుఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు అధ్యక్ష కార్యదర్శులు సలికేట్ నరేష్ సై దా మాణిక్యం పిచ్చయ్య ప్రసాదు బేబీ శ్రీను నాగరాజు రూతమ్మ నాతానేలు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు

## చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ మే 30 ప్రజాపాలన ప్రతినిధి ఇటీవల తె లుగుదేశం పార్టీ అధినాయకత్వం మాజీ ముఖ్య మం త్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రిలో తల పెట్టిన మహానాడు కార్యక్రమం విజయవంతం అయి న సందర్భంగా ఆయన ప్రకటించినటువంటి అనేక ప్ర జాప్రయోజన విషయాలను సమర్థిస్తూ పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు ఇతర నేతలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూమహానాడు వేదికగాటీడీపీ ప్రకటించినమ్యా నిఫెస్టో పథకా లు పార్టీలో మహా ఉత్సాహాన్ని నింపు తున్నాయన్నారుఅంచనాలకు మించి ఊహించని రీ తిలో ప్రకటించిన ఆరు పథకాలు అమోఘమని ఇవ న్నీ రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీని తిరుగులేకుండా అధికారంలోకి తీసుకువస్తాయనిఅన్నారు పేదలను ధ నవంతులుగా చేస్తానని తొలిరోజు వెల్లడించారన్నారు. ఆంక్షలు,నిబంధనల సాకులు లేకుండా ఎంతమంది పి ల్లలుంటే అంత మందికి తల్లికి వందనం కింద ఏడా దికి రూ.15వేలు వర్తింపు3వేల నిరుద్యోగ భృతి యు వతకు ఎంతో ఉపయోగపడుతుందన్నారురానున్న రోజులలో తెదేపా ఎన్నికల విజయం రాజమహేంద్రవ రం మహానాడుతోనే ప్రారంభమైంది. రాష్ట్రమంతటా పసుపుమయం ఖాయమని జ్యోస్యం పలికారు.

## జనసేన పార్టీని బలోపేతం చేయాలి





నరసాపురం, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సమిష్టి కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి నిర్వహించిన నరసాపురం పట్టణ కార్యకర్తల సమావేశంలో బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పట్టణ స్థాయిలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికలలో జనసేన పార్టీ ఘన విజయం సాధించి రాష్ట్రంలో అధికారం చేపట్టే దిశగా, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చేసే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితో ముందుకు వెళ్ళాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు, డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, జక్కం బాబ్జి, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, బందెల రవీంద్ర, ఆకుల వెంకటస్వామి, గుబ్బల మార్రాజు, తోట నాని, కౌన్సిలర్లు బొమ్మిడి సూర్యకుమారి, తోట అరుణ, భారతి సురేష్, మహిళా నేతలు పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, వలవల సావిత్రి, పిప్పళ్ళ సుప్రజ, పోలిశెట్టి సాంబ, బొమ్మిడి కృష్ణమూర్తి, గణేశ్న శ్రీరామ్, మాట్ల సూర్య, కొణిదెల శ్రీనివాస్, వాతాడి రమేష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు సహకారంతో ఆర్థిక సహాయం



కారంపూడి.. మే30...ప్రజాపాలన.... ప్రతినిధి : పట్టణంలోని వడియ రాజులు కాలనీలో గత రెండు రోజుల క్రితం బత్తుల మరియమ్మ అనే మహిళ ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైంది మాచర్ల టిడిపి ఇన్చార్జి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మంగళవారం బత్తుల మరియమ్మ ఇంటికి వెళ్లి దగ్ధమైన ఇల్లుని పరిశీలించారు ఎలా జరిగిందని బాధితురాలు ను వివరాల అడిగి తెలుసుకున్నారు బాధితురాలు కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం పట్టణ టిడిపి నాయకులు సహకారంతో మాచర్ల నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి జోలకంటి బ్రహ్మారెడ్డి చేతుల మీదుగా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు టిడిపి ప్రభుత్వం అధికారంలో రాగానే పక్కా గృహం కేటాయిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "ఆదిపురుష్" ఆల్బమ్ తో మరింత హైప్.!





ఇప్పుడు పాన్ ఇండియా సినిమా వీక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ చిత్రం "ఆదిపురుష్". పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ భారీ విజువల్స్ తో ఇపుడు నెక్స్ట్ లెవెల్ హైప్ తో అయితే వస్తుంది. మరి ఇదిలా ఉండగా ఈ భారీ చిత్రం రిలీజ్ కి దగ్గర అవుతుండగా మేకర్స్ ఒకో సాంగ్ ని కూడా రిలీజ్ చేస్తున్నారు. అయితే రీసెంట్ టైం లో ఓ సినిమాకి కావాల్సిన సెన్సేషనల్ చార్ట్ బస్టర్ ఆల్బమ్ అయితే ఇపుడు ఆదిపురుష్ లో కూడా ఉన్నట్టు అనిపిస్తుంది. మొదటి సాంగ్ జై శ్రీరామ్ బిగ్గెస్ట్ హిట్ కాగా లేటెస్ట్ గా వచ్చిన రాం సీతా రాం సాంగ్ కూడా యునానిమస్ గా సూపర్ రెస్పాన్స్ ని అయితే తెచ్చుకుంది. దీనితో ఈ చిత్రం ఆల్బమ్ కూడా సినిమాలో బిగ్గెస్ట్ ప్లస్ కానుంది అని అనిపిస్తుంది. అలాగే ఈ సినిమాలో అయితే టోటల్ గ 5 పాటలు ఉన్నట్టు టాక్ ఉండగా మిగతావి కూడా ఎలా ఉంటాయో చూడాలి. అవి కూడా బాగున్నట్టు అయితే ఆదిపురుష్ మ్యూజికల్ గా కూడా భారీ హిట్ అని చెప్పొచ్చు.

## 44 ఏళ్ల వయసులో మార్షల్ ఆర్ట్స్ సాధ్యమేనా సిద్దార్థ్?




మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ అన్నది చిన్న వయసు నుంచే అలవాటు చేసుకోవాలి. ఆ యవసులో కాళ్లు.. చేతులు..వాటి తాలుకా కీళ్లు లేతగా ఉండటంతో అనుగుణంగా వంగడానికి వీలు ఉంటుంది. అది ఎంతో కఠోరమైన శిక్షణ. మనసు లగ్నంతో పాటు..మనిషి ఎంతో దృష్టి సారిస్తే తప్పు! సాధ్యం కాని విద్య అది. పవన్ కళ్యాణ్ లాంటి హీరో కూడా మార్షల్ ఆర్ట్స్ ట్రైనింగ్ తీసుకున్నవారే. చిన్న వయసులోనే పవన్ కి ఈ విద్యపై ఆసక్తి ఉండటంతో! ప్రత్యేకంగా ట్రైనింగ్ తీసుకుని అందులో టెక్నిక్ లు నేర్చుకున్నాడు. ఇది పూర్తిగా సెల్ఫ్ డిఫెన్స్ కి ఎంతగానో ఉపయోగ పడే విద్యగా భావిస్తారు. అయితే 44 ఏళ్ల వయసులో నటుడు సిద్దార్థ్ కూడా మార్షల్ ఆర్ట్స్ లో ట్రైనింగ్ తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆయన హీరోగా 'టక్కర్' అనే సినిమా తెరకెక్కుతోంది. కార్తీక్ జి. క్రిష్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగు..తమిళ్ లో ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా సిద్దార్థ్ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నట్లు తెలిపాడు. ఇప్పటివరకూ తనని లవర్ బోయ్ గా..చాక్లెట్ బోయ్ గానే తెరపై చూసారని..తొలిసారి యాక్షన్ హీరోగా చూస్తారని..ఈ సినిమా ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ అన్నారు. 'ఇప్పటికే ఓ ప్రత్యేకమైన జోనర్ సినిమాలే చేసాను. ఒక పాత్ర ఇస్తే ఆరంభం నుంచి చివరి దాకా సిద్దార్థ్ లా కాకుండా ఒక పాత్రలాగే కనిపించేలా నటించా. ఈక్రమంలో నువ్వు ఎందుకు కమర్శియల్ సినిమాలు చేయడం లేదని అడిగారు. ఆ ప్రశ్నకు సమాధానం టక్కర్ ఇస్తుంది. తొలిసారి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకున్నా. అందుకోసం ప్రత్యేకమైన శిక్షణ తీసుకున్నా. కండలు పెంచాను. భారీ పోరాట సన్నివేశాల్లో నటించాను. కొత్త తరానికి నచ్చేలా ఓ మంచి ప్రేమ కథ కూడా ఉంది. మొత్తంగా సినిమాలో కొత్త సిద్దార్థ్ ని చూస్తారని ధీమా వ్యక్తం చేసారు. అయితే సిద్దార్థ్ మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వెనుక నెటి జనులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. 44 ఏళ్ల వయసులో ఈ విద్య ఎలా సాధ్యమంటూ కామెంట్లు పోస్ట్ చేస్తారు.

## మహేష్ మాస్ స్ట్రైక్ కి టైం ఫిక్స్.!




మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా పూజా హెగ్డే మరియు శ్రీ లీల హీరోయిన్ గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న చిత్రం కోసం తెలిసిందే. భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రం నుంచి ఇప్పుడు ఒకో అప్డేట్ కూడా సాలిడ్ హైప్ ని అయితే తీసుకొస్తుండగా ఇప్పుడు సూపర్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా మహేష్ మాస్ స్ట్రైక్ కోసం అయితే ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక దీనిపై అయితే లేటెస్ట్ గా మేకర్స్ సాలిడ్ అప్డేట్ ని అందించారు. మరి ఈ మాస్ గ్లింప్స్ సహా టైటిల్ ని అయితే స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ గారి ఐకానిక్ చిత్రం "మోసగాళ్లకు మోసగాడు" రీ రిలీజ్ తో అయితే కన్ఫర్మ్ చేయగా ఇప్పుడు దీనికి టైం ని అనౌన్స్ చేసేసారు. మరి ఈ సినిమాతో సాయంత్రం 6 గంటల 3 నిమిషాలకి అయితే థియేటర్లు లో మహేష్ మాస్ బ్లాస్ట్ పేలనున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి రేపు హంగామా ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.

## అలాంటి స్టోరీతో 'బిచ్చగాడు 3'



కొంత కాలంగా ఇండియా వ్యాప్తంగా ఉన్న అన్ని ఇండస్ట్రీల్లోనూ సీక్వెల్ మూవీల హడావిడి ఎక్కువగా కనిపిస్తోంది. ఇలా ఇప్పటికే చాలా చిత్రాలు వచ్చి భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. దీంతో ఫిల్మ్ మేకర్లు హీరోలు ఈ దిశగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాది మొత్తంలో ఇప్పుడు హైలైట్ అవుతోన్న ఫ్రాంచైజీలలో విజయ్ ఆంటోనీ 'బిచ్చగాడు' ఒకటి. 2016లో విజయ్ ఆంటోనీ 'బిచ్చగాడు' అనే సినిమాను చేశాడు. ఇది తెలుగు తమిళ భాషల్లో విడుదలై భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ ఊపులోనే ఇప్పుడు ఆ సినిమాకు కొనసాగింపుగా 'బిచ్చగాడు 2' అనే చిత్రం వచ్చింది. మొదటి దానికి శశి డైరెక్షన్ చేయగా.. రెండో దాన్ని విజయ్ ఆంటోనీనే తెరకెక్కించాడు. ఈ మూవీ కూడా ఘన విజయాన్ని అందుకుంది. వరుసగా రెండు భాగాలూ సూపర్ డూపర్ హిట్ అవడంతో 'బిచ్చగాడు' సిరీస్లో మరో సినిమాను తీసుకు రాబోతున్నట్లు విజయ్ ఆంటోనీ ఇటీవలే స్వయంగా ప్రకటించాడు. త్వరలోనే 'బిచ్చగాడు 3' వస్తుందని దానికి కూడా తానే దర్శకత్వం చేస్తున్నానని వెల్లడించాడు. దీంతో ఈ ప్రాజెక్టుపై అటు తమిళంలోనూ ఇటు తెలుగులోనూ అప్పుడే అంచనాలు ఏర్పడ్డాయి. 'బిచ్చగాడు 3' మూవీపై నెలకొన్న హైప్ వల్ల అప్పుడే దీని గురించి ఎన్నో రకాల వార్తలు వైరల్ అవుతోన్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా బ్యాగ్రౌండ్ వివరాలు లీక్ అయ్యాయి. దీని ప్రకారం.. ఈ చిత్రం 'బ్రదర్ సెంటిమెంట్'తో తెరకెక్కబోతున్నట్లు తెలిసింది. ఇప్పటికే దీనికి సంబంధించిన డైలాగ్ వెర్షన్తో కూడిన స్క్రిప్టు వర్క్ కూడా పూర్తైందని ఫిలిం నగర్ సమాచారం. 'బిచ్చగాడు' మూవీలో తల్లి సెంటిమెంట్ను హైలైట్ చేసి చూపించారు. ఇటీవల వచ్చిన 'బిచ్చగాడు 2' సినిమా బ్రదర్ అండ్ సిస్టర్ సెంటిమెంట్తో వచ్చింది. ఈ రెండూ భారీ హిట్లు అవడంతో ఇప్పుడు అదే పంథాలో వెళ్తూ.. 'బ్రదర్' సెంటిమెంట్తో రాబోతున్నారట. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం అవుతుందని తెలిసింది. దీన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసుకుని 2025లో రిలీజ్ చేస్తారనే టాక్ వినిపిస్తోంది.

## ఆర్. పి పట్నాయక్ సెకెండ్ ఇన్నింగ్స్ ఎలా ఉంటుందో?



ఆర్ . పి పట్నాయక్ మ్యూజిక్ సెన్సేషన్ గురించి చెప్పాల్సి న పనిలేదు. దాదాపు రెండు దశాబ్ధాల ప్రయాణం లో ఎన్నో మ్యూజికల్ హిట్స్ అందించారు. మరెన్నో క్లాస్..మాస్ బీట్స్ తో శ్రోతల్ని అలరించారు. సంగీత దర్శకుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును దక్కించుకున్నారు. 'నీకోసం' నుంచి 'మనలో ఒకడు' వరకూ ఆర్ పీ ట్యూన్ వినిపిస్తూనే ఉంది. అయితే ఐదారేళ్లగా ఆర్ . పీ సంగీతానికి దూరంగా ఉన్నారు. అలాగని మళ్లీ దర్శకుడిగానో..నటుడిగానో బిజీ అవ్వలేదు. సంగీతానికి తనకు తానుగానే విరామం ఇచ్చారు. ఈ విరామం తనకు తానుగానే తీసుకున్నారా? లేక అవకాశాలు లేక ఖాళీగా ఉన్నారా? అని రకరకాల సందేహాలుండేవి. తాజాగా మళ్లీ 'అహింస' సినిమాతో కంబ్యాక్ అవుతున్న సంగతి తెలిసిందే. తేజ దర్శకత్వం వహించిన సినిమా తో ఆర్ పీ మళ్లీ తన ట్యూన్ మార్కెట్ లోకి తీసుకొస్తున్నారు. త్వరలో సినిమా రిలీజ్ నేపథ్యంలో ఆర్ పీ పలు విషయాలు పంచుకున్నారు. ఆ వేంటో ఆయన మాటల్లోనే.. సంగీతం చేయమని చాలా మంది అవకాశాలిచ్చారు. కానీ చేయాలనిపించలేదు. ఏదైనా కథనచ్చితేనే చేస్తాను. లేకపోతే చేయాలనిపించదు. కానీ నా చేతిలో సినిమా ఉన్నా... లేకపోయినా రోజు 18 గంటలు పని చేయడం అలవాటు. ప్రస్తుతం కన్నడలో కొన్ని సినిమాలు చేస్తున్నా. దర్శకుడి కథలు సిద్ధం చేస్తున్నా. నేను ఎన్ని చేసినా సంగీతమే ఎక్కువ పేరు తీసుకొచ్చింది. అంతా నన్ను సంగీత దర్శకుడిగానే చూస్తారు. ఓ సందర్భంలో మళ్లీ సంగీతం చేయనని చెప్పి మానేసాను. కానీ ఓ సందర్భంలో బాలుగారు మళ్లీ సంగీతం ఎప్పుడు మొదలు పెడుతున్నావ్ అని అడిగారు. ఆయనకు చేస్తాను గురువు గారు అని చెప్పేవాడిని. ఆయన వెళ్లిపోయాక ఆయనకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయాను అనిపించింది. బాలు పాటపై ఉన్న అభిమానంతో సినిమాల్లోకి వచ్చా. ఈ నేపథ్యంలో తేజ గారిని కలిసాక మళ్లీ సంగీతం చేయాలి. అది బాలు గారి కోరిక అని చెప్పా. ఆ తర్వాత కొన్నాళ్లకి తేజ ఫోన్ చేసి 'చిత్రం-2' చేస్తున్నామని చెప్పారు. ఆ ప్రాజెక్ట్ స్థానంలోనే 'అహింస' వచ్చింది. కథకు తగ్గట్టు మంచి పాటలు కుదిరాయి. అహింస సిద్దాంతాన్ని నమ్మే ఓ అబ్బాయి కథ ఇది' అని అన్నారు.

## గ్లోబల్ స్టార్ చరణ్ కి పాన్ ఇండియా ప్రొడ్యూసర్ స్పెషల్ థాంక్స్.!



రీసెంట్ గానే మన టాలీవుడ్ గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ తన సరికొత్త ప్రొడక్షన్ హౌస్ ని అయితే స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. యూవీ నిర్మాతల్లో ఒకరైన విక్రమ్ తో కలిసి స్టార్ట్ చేసిన వి మెగా ప్రొడక్షన్ హౌస్ అయ్యితే తమ మొదటి సినిమానే ప్రైడ్ ఇండియన్ సబ్జెక్టు "ది ఇండియన్ హౌస్" ని స్టార్ట్ చేశారు. మరి ఈ సినిమా అయితే ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్ నిర్మాణ సంస్థ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ తో అయితే కొలాబరేట్ అయ్యి అనౌన్స్ చేశారు. మరి ఈ అంశంపై అయ్యితే లేటెస్ట్ గా పాన్ ఇండియా సినిమా దగ్గర కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2 లాంటి భారీ హిట్స్ ఇచ్చిన ఏఈ ప్రొడ్యూసర్ చరణ్ ని స్పెషల్ థాంక్స్ చేస్తూ ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. మొదటగా తనని తన సినిమాలను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేసారు. తనది సినిమా బ్యాక్ డ్రాప్ కాకపోయినప్పటికీ నిర్మాతగా నన్ను ఎంతగానో వారు ఆదరించారని తెలిపారు. ఇక మా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గారు అయితే నన్ను నమ్మి ఈ సినిమాకి నన్ను కూడా భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని. ఖచ్చితంగా ఇండియన్ హౌస్ చిత్రం మంచిపోలేని ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు. అలాగే ఒక ప్రైడ్ ఇండియన్ గా మన దేశపు సంస్కృతిని, చరిత్ర విషయంలో ఎంతో గర్వంగా ఉన్నానని మరింతమంది కొత్త టాలెంట్ ని పరిచయం చేస్తూ ఇండియన్ సినిమాని గ్లోబల్ వైడ్ గా తీసుకెళ్తానని తెలిపారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com